ప్రజాశక్తి

బుధవారం 3 డిసెంబరు 2025 8 పేజీలు



ఎన్‌టిఆర్



కృష్ణా

గంజాయి ముఠాల ఆగడాలపై
నిరసనలు ఉధృతం

- దిష్టిబొమ్మ దహనానికి యత్నం
- పోలీసులకు, సిపిఎం శ్రేణులకు మధ్య తోపులాట
- పెంచలయ్య కేసులో న్యాయం చేయాలని ప్లకార్డులతో కొవ్వొత్తుల ప్రదర్శన

ప్రజాశక్తి - విజయవాడ : నెల్లూరులో గంజాయి మూకల చేతిలో బలైపోయిన ప్రజానాట్యమండలి కళాకారుడు, డివైఎఫ్ఐ నాయకుడు, సిపిఎం కార్యకర్త పెంచలయ్య కేసులో న్యాయం చేయాలని, రాష్ట్రంలో గంజాయి, డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలను అరికట్టాలని డిమాండ్ చేస్తూ మంగళవారం విజయవాడలో రెండు చోట్ల ఆందోళనలు నిర్వహించారు. సిపిఎం ఆధ్వర్యాన బీసెంట్ రోడ్ మహంతి మార్కెట్ వద్ద, ఎస్ఎఫ్ఐ, ఐద్వా ఆధ్వర్యాన లెనిన్ సెంటరులో ఆందోళన జరిగాయి. గంజాయి ముఠా దిష్టిబొమ్మ దహనం చేసేందుకు సిపిఎం శ్రేణులు ప్రయత్నించగా, పోలీసులు వలయంగా ఏర్పడి అడ్డుకున్నారు. దీంతో అక్కడ ఒక్కసారిగా ఉద్రిక్తత ఏర్పడింది. ఈ క్రమంలో ఆందోళనకారులకు, పోలీసులకు మధ్య తోపులాట జరిగింది. సిపిఎం నాయకులు సోమేశ్వరరావు, పీరుసాహేబ్, చింతల శ్రీనివాసరావు కిందపడిపోయారు. పోలీసుల వైఖరిపై సిపిఎం నాయకులు, కార్యకర్తలు తీవ్ర స్థాయిలో నిరసన వ్యక్తం చేశారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఆందోళనకారులు పెద్దపెట్టున నినాదాలు చేశారు. పెంచలయ్య మృతికి కారుకులైన వారందరినీ తక్షణమే అరెస్ట్ చేసి, కఠినంగా శిక్షించాలని, డ్రగ్స్, గంజాయి వంటి మత్తుపదార్థాలను ప్రభుత్వం



దిష్టిబొమ్మను దహనం చేసేందుకు యత్నిస్తున్న సిపిఎం శ్రేణులను అడ్డుకుంటున్న పోలీసులు

అరికట్టాలని చేసిన నినాదాలు హోరెత్తాయి. ఈ సందర్భంగా సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సిహెచ్.బాబురావు మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా గంజాయి, మద్యం, మత్తు పదార్థాల మాఫియాను అరికట్టేందుకు మరింత స్పష్టమైన, సమగ్రమైన చర్యలు చేపట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మాఫియా ముఠాలు రాష్ట్రంలో ఎక్కడున్నా అధికార యంత్రాంగంతో అంటకాగి రక్షణ పొందుతున్నాయని పేర్కొన్నారు. ఇలాంటి శక్తులను ప్రోత్సహించేవారు ఏ పార్టీలో ఉన్నా, అధికార యంత్రాంగంలో ఏ స్థానంలో ఉన్నా వారి పట్ల కఠినంగా వ్యవహరించాలని కోరారు. గంజాయి, మత్తు పదార్థాలను అడ్డుకుని నెల్లూరులో ప్రజలకు అండగా (మిగతా 2లో)

పట్టాదారు పాస్ పుస్తకాలేవీ ?

- రీ సర్వే పూర్తయిన గ్రామాల్లో సమస్య
- రుణాలకు అవకాశం నిల్
- భూ యజమానుల్లో ఆందోళన

ప్రజాశక్తి - కృష్ణా ప్రతినిధి

పట్టాదారు పాస్ పుస్తకాల కోసం భూ యజమానులు నెలల తరబడి ఎదురు చూడాల్సి వస్తోంది. మీ సేవా కేంద్రాలు, సచివాలయాల్లో ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసిన తర్వాత పాస్‌పుస్తకాలు ఎప్పుడు చేతికందుతుందో తెలియని పరిస్థితి ఏర్పడింది. అంతేగాక ఈ భూములపై కుటుంబ ఆర్థిక అవసరాలకు మార్టిగేజ్ రుణాలు, పంట రుణాలు తీసుకునే అవకాశం లేక అవస్థలు పడుతున్నారు.

మచిలీపట్నం గాంధీనగర్ ప్రాంతానికి చెందిన జన్ను రమాదేవికి మొవ్వ మండలం చినముత్తేవిలో రెండెకరాల వ్యవసాయ భూమి ఉంది. ఆరు నెలల నుంచి పట్టాదారు పాస్ పుస్తకం కోసం తిరుగుతున్నారు. పాస్‌బుక్ లేకపోవడంతో కుటుంబ అవసరాలకు రైతు నేస్తం రుణం తీసుకోలేకపోతున్నామని వాపోతున్నారు. గూడూరు మండలం మద్దిపట్ల గ్రామంలో మద్దాల నాగమల్లేశ్వరరావుకు 75 సెంట్లు వ్యవసాయ భూమి ఉంది. ఎనిమిది నెలల నుంచి పాస్‌బుక్ కోసం అధికారుల చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నారు. ఈ ఇద్దరి సమస్య మాత్రమే కాదు.. జిల్లా వ్యాప్తంగా అనేక మంది ఈ సమస్యను ఎదుర్కొంటున్నారు. పాసు పుస్తకాల సమస్య పరిష్కరించాలని ప్రజా సమస్యల పరిష్కార వేదిక (మీ కోసం)లో వినతులు సమర్పిస్తున్నారు. సాధారణంగా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసిన 45 రోజులకు పాస్‌బుక్ మంజూరు చేయాలనే నిబంధన ఉంది. అయితే భూ యజమానులకు పోస్ట్‌లో పాస్‌బుక్ చేరడానికి 100 రోజులు పట్టేది. అప్పటికీ అందకపోతే మరోసారి దరఖాస్తు చేయాల్సి వచ్చేది. దరఖాస్తు చేసిన ఏడాది తర్వాత కూడా పాస్‌పుస్తకాలు అందక అనేక మంది అవస్థలు పడుతున్నారు. జిల్లాలో భూములు రీ సర్వే పూర్తయిన గ్రామాల్లో ఈ సమస్య అధికంగా ఉంది.

290 రెవెన్యూ గ్రామాల్లో రీ సర్వే

కృష్ణాజిల్లాలోని 502 రెవెన్యూ గ్రామాల్లో 290 గ్రామాల్లో రీ సర్వే పూర్తయింది. ఇది పూర్తయిన గ్రామాల్లో భూముల విస్తీర్ణంలో చోటు చేసుకున్న వ్యత్యాసాలు సరిచేయాలని వేలాది దరఖాస్తులు వచ్చాయి. అధికార యంత్రాంగం వీటిని చక్కదిద్దే పనిలో ఉంది. క్రయ విక్రయాలు, భాగస్వాముల మధ్య వాటా పంపిణీ, గిఫ్టు రాసిన వ్యవసాయ భూములు రిజిస్ట్రేషన్, అడంగల్‌లో మ్యూటేషన్ పూర్తయిన తర్వాత పట్టాదారు పాస్‌బుక్‌కు భూ యజమానులు దరఖాస్తు చేస్తారు. రీ సర్వే పూర్తయిన గ్రామాల్లో ప్యూరిఫికేషన్ ఆఫ్ ల్యాండ్ రికార్డు (పిఓఎల్ఆర్), వెబ్‌ల్యాండ్‌లో మ్యూటేషన్ జరుగుతోంది. అయితే పట్టాదారు పాస్‌బుక్‌లు మాత్రం అందడం లేదు. రీ సర్వే జరగని గ్రామాల్లోనూ పాస్‌బుక్ అదడం లేదని వస్తున్న ఫిర్యాదులను అధికారులు కొంత వరకు పరిష్కరిస్తున్నారు. రీ సర్వే గ్రామాల్లో మాత్రం పాస్‌బుక్‌పై వస్తున్న ఫిర్యాదులు అపరిష్కృతంగానే ఉంటున్నాయి.

స్థలాల కొనుగోలుదారుల్లో అయోమయం

- మధ్య తరగతి వర్గాల్లో దిగులు
- రాజధాని విస్తరణకు 16,666 ఎకరాల సమీకరణకు ఉత్తర్వులు

ప్రజాశక్తి - గుంటూరు జిల్లా ప్రతినిధి

రాజధానికి సమీపంలోని గ్రామాల్లో సిఆర్‌డిఐ అనుమతి పొందిన, అనధికారికంగా నిర్మించిన వెంచర్లలో ప్లాట్లు కొనుగోలు చేసిన వారు అయోమయం నెలకొంది. రాజధాని విస్తరణలో భాగంగా మలి విడత భూ సమీకరణకు సన్నద్ధమైన నేపథ్యంలో ఆయా గ్రామాల్లో వెంచర్లలో గజాల లెక్కల ప్లాట్లు కొనుగోలు చేసిన వారి పరిస్థితి అగమ్యగోచరంగా మారింది. రాజధాని విస్తరణకు మలివిడతలో ఏడు గ్రామాల పరిధిలో 16,666 ఎకరాల సమీకరణకు ప్రభుత్వం మంగళవారం ఉత్తర్వులు జారీ చేసింది. ఆయాగ్రామాల్లో ఎక్కువ మంది రైతులు సమీకరణలో భూములు ఇచ్చేలా అధికారులు, ప్రజా ప్రతినిధులు ఒప్పిస్తున్నారు. వ్యవసాయంపై విసిగి వేసారని రైతులు ఎక్కువ మంది సమీకరణలో భూములు ఇచ్చేందుకు సుముఖత వ్యక్తం చేస్తున్నారు. కానీ కొన్ని షరతులను తెరపైకి తెస్తున్నారు. అయితే వీటిని ప్రభుత్వం ఏమాత్రం పరిగణలోకి తీసుకోకుండా 2015లో తొలి విడత సమీకరణలో రైతులకు ఇచ్చిన ప్యాకేజినే మలివిడత కూడా కొనసాగుతుందని ఇప్పటికే స్పష్టం చేసింది. అయితే రాజధానికి పరిసరాల్లోని తాడికొండ, అమరావతి, పెదకూరపాడు మండలాలతోపాటు 2015లో మినహాయించిన పెదపరిమి, హరిశ్చంద్రపురం, వడ్డమాను గ్రామాల్లో నిర్మించిన వెంచర్లలో కొంత మంది గజాల లెక్కన ప్లాటు కొనుగోలు చేశారు. మలివిడత భూ సమీకరణలో ఈ వెంచర్లకు సంబంధించిన భూములను ప్రభుత్వం సమీకరణలో తీసుకుంటే తమ పరిస్థితి ఏమటని స్థలాలు కొనుగోలు చేసిన వారు ఆందోళన చెందుతున్నారు. తాము 200 గజాల స్థలం కొంటే ప్రభుత్వం ఇచ్చే ప్యాకేజి ఎకరాకు వెయ్యి గజాల్లో తమకు ఎంత స్థలం వస్తుంది, దానికి ధర ఎంత పలుకుతుంది, అభివృద్ధి చేసి రిటర్నబుల్ ప్లాట్లు ఇచ్చేదెప్పుడు...ఇందులో తమ స్థలానికి రిటర్నబుల్ స్థలం ఎంత దక్కుతుందే ప్రశ్నలు స్థలాల కొనుగోలు దారులను వేధిస్తున్నాయి. వెంచర్లకు సంబంధించిన భూములకు మినహాయింపు ఇవ్వడం సాధ్యం కాదని అధికారులు చెబుతున్నారు. అయితే సిఆర్‌డిఎ పరిధిలో నిర్మించిన పలు వెంచర్లకు అనుమతులు ఉన్నాయి. సిఆర్‌డిఎ పరిధిలోని వివిధ గ్రామాల్లో అనుమతి పొందిన వెంచర్లు దాదాపు 150 వరకు ఉన్నాయి. ఏడు గ్రామాల పరిధిలో దాదాపు 20 వరకు వెంచర్లు ఉన్నాయి. వీటిల్లో స్థలాలు కొనుగోలు చేసిన వారు వెయ్యి మంది వరకు ఉన్నారు. వీరి పరిస్థితిపై ఇంకా ఎటువంటి నిర్ణయం వెలువలేదు. తొలుత 44 వేల ఎకరాల్లో మలివిడత భూ సమీకరణ చేయాలని నిర్ణయం తీసుకున్నా ఇటీవల 34 వేల ఎకరాల సమీకరణకు ప్రభుత్వం ఆమోదం తెలిపింది. ఇందులో తొలి విడత 16,666 ఎకరాల పట్టాభూమి, ప్రభుత్వ అసైన్డు భూములు 3,828 ఎకరాలు కలిపి మొత్తంగా 20,494 ఎకరాలు సిఆర్‌డిఎ భూ సమీకరణ చేయనుంది. తుళ్లూరు మండలంలో మొదటి విడత సమీకరణ నుంచి మినహాయించిన వడ్డమాను, హరిశ్చంద్రపురం, పెదపరిమి గ్రామాలతోపాటు అమరావతి మండలం మరో నాలుగు గ్రామాలను ఎంపిక చేశారు. అమరావతి మండలం వైకుంఠపురంలో 3,361 ఎకరాలు, పెదమద్దూరులో 1,145 ఎకరాలు, ఎండ్రాయిలో 2,166 ఎకరాలు, కర్లపూడిలో 2,944 ఎకరాలు తీసుకోనున్నారు. తుళ్లూరు మండలం వడ్డమానులో 1,913 ఎకరాలు, హరిశ్చంద్రపురంలో 2,418 ఎకరాలు, పెదపరిమిలో 6,513 ఎకరాలు కలిపి మొత్తం 20,494 ఎకరాలు సిఆర్‌డిఏ త్వరలో తమ అధీనంలోకి తీసుకోనుంది.





అరెస్టు చేసిన గంజాయి ముఠాను మీడియా ముందు ప్రవేశపెట్టిన పోలీసులు

9 మంది గంజాయి ముఠా అరెస్టు

3 కిలోల గంజాయి స్వాధీనం

వార్త మెయిన్‌లో

రైతు బజార్ తనిఖీ

ధరలపై ఆరాతీసిన మంత్రి నాదెండ్ల

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : ప్రజలకు నాణ్యమైన, సహేతుక ధరలతో ఉత్పత్తులు అందేలా చర్యలు తీసుకోవడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని రాష్ట్ర ఆహార, పౌరసరఫరాలు, వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ పేర్కొన్నారు. విజయవాడ పడమట రైతు బజార్‌ను ఆయన మంగళవారం తనిఖీ చేశారు. కూరగాయల ధరలను పరిశీలించారు. వినియోగదారులతో మాట్లాడి వారి అభిప్రాయాలు, సమస్యలు తెలుసుకున్నారు. అనంతపురం నుంచి సాధారణంగా వస్తున్న గింజ రకం చిక్కుడుకాయలు, గోరుచిక్కుడు, టమాటా వంటి కూరగాయలు అందుబాటులో లేవని వినియోగదారులు మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై మంత్రి స్పందిస్తూ అన్ని రకాల కూరగాయలు నిరంతరం అందుబాటులో ఉండేలా చర్యలు(మిగతా 2లో)



పటమట రైతు బజారులో పర్యటిస్తున్న మంత్రి నాదెండ్ల మనోహర్

రైతు బజారు తనిఖీ

(మొదటి పేజీ తరువాయి)

తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. బియ్యం, ఇతర ధాన్యాలు నాణ్యతతో విక్రయించాలన్నారు. రైతు బజారు, పరిసర ప్రాంతాల్లో పారిశుధ్యాన్ని మెరుగుపరచాలి సూచించారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని అధికారులశ్రీతీ ఆదేశించారు. రైతు బజార్ అధికారి ఎం.రమేష్ ఉన్నారు.



మంత్రి సారథిని కలిసిన ఎపిఎన్‌జిఒ నేతలు సాగర్ తదితరులు

రాష్ట్ర సమగ్రాభివద్ధిలో ఉద్యోగుల పాత్ర కీలకం

మంత్రి కొలుసు పార్థసారథి

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : స్వర్ణాంధ్ర, వికసిత్ భారత్ లక్ష్యాల సాధనకు చేస్తున్న ప్రయాణంలో ఉద్యోగులు అడుగులు కలిపి రాష్ట్ర సమగ్రాభివద్ధిలో కీలక భాగస్వాములు కావాలని రాష్ట్ర సమాచార, పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి కోరారు. ఏపీ ఎన్‌జీజీవో అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు ఎ.విద్యాసాగర్ నేతత్వంలో పలువురు అసోసియేషన్ నాయకులు మంగళవారం తాడిగడప సమీపంలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో ఆయనను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈసందర్భంగా మంత్రి పార్థసారథి మాట్లాడుతూ అభివద్ధి కార్యాచరణ అమలులో ఉద్యోగుల సహకారం ఎంతో కీలకమన్నారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకుంటూ మరింత పారదర్శకతతో ప్రజలకు సేవలందించినప్పుడు అనుకున్న లక్ష్యాలను సాధించగలుగుతామన్నారు. ఉద్యోగ సమాచార మాస పత్రికలో ప్రభుత్వ నిర్వహిస్తున్న అభివద్ధి సంక్షేమ పథకాల కథనాలు ప్రచురించాలని కోరారు. ఉద్యోగుల సమస్యలను దశల వారీగా పరిష్కరిచేందుకు ప్రభుత్వం కతనిశ్చయంతో ఉందన్నారు. ఏపీ ఎన్‌జీజీవో రాష్ట్ర అధ్యక్షుడు ఎ.విద్యాసాగర్ మాట్లాడుతూ ప్రజా సంక్షేమంతోపాటు రాష్ట్ర అభివద్ధికి సంబంధించిన పథకాలు, కార్యక్రమాల అమలు ద్వారా 100 శాతం ఫలితాలు సాధించేలా ఉద్యోగులు కషిచేస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రభుత్వం కూడా ఉద్యోగుల ప్రయోజనాలపై ప్రత్యేకముగ దష్టి సారించాలని కోరారు. ఉద్యోగుల హెల్త్ కార్డులపై ప్రభుత్వం చీఫ్ సెక్రటరీ ఆధ్వర్యంలో కమిటీ వేయటం హర్షణీయమన్నారు. రెండు నెలల్లోనే ఇవి ఉద్యోగులందరికీ అందుబాటులో ఉండి వైద్య సేవలు అందించేలా ప్రభుత్వం కషి చేయాలని కోరారు. వేతన సవరణ కమిటీ చైర్మన్‌నుని నియమించాల్సిన అవసరం ఉందని మంత్రి దష్టికి తీసుకొచ్చారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత ఉద్యోగుల జిపిఎఫ్, ఎపిజిఎల్ఐ, సిపిఎస్ కాంట్రిబ్యూషన్, గ్రూప్ ఇన్సూరెన్స్ తదితర చెల్లింపుల్లో పురోగతి ఉన్నా ఉద్యోగ విరమణ చేసిన ఉద్యోగుల బకాయిలపై ప్రత్యేక దృష్టిపెట్టి క్లియర్ చేయాలని కోరారు. మంత్రిని కలిసిన వారిలో ఏపీ ఎన్‌జీజీవో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డీవీ రమణ, ఎన్‌టీఆర్ జిల్లా శాఖ అధ్యక్ష కార్యదర్శులు డీఎస్ఎన్ రెడ్డి, సహాధ్యక్షులు వీవీ ప్రసాద్, డి.రమేష్, ఎం.రాజుబాబు, విజయవాడ నగరశాఖ కార్యవర్గ సభ్యులు సీవీఆర్ ప్రసాద్, ఎస్‌కే నజీరుద్దీన్, మధుసూధనరావు, కె.శివలీల తదితరులు ఉన్నారు.

రోడ్లపై ఆక్రమణల తొలగింపు

ప్రజాశక్తి - విజయవాడ సిటీ : వన్ ట్రాఫిక్ ఎసిపి రామచంద్ర రావు ఆధ్వర్యంలో వన్ ట్రాఫిక్ సిఐ ఎ.ఉమమహేశ్వర రావు, ఆర్ఎస్ఐ శ్రీధర్ తమ సిబ్బందితో కలిసి శివాలయం వీధిలో ఆక్రమణలను తొలగించారు. ట్రాఫిక్‌కు, పాదచారులకు అంతరాయం కలిగిస్తున్న వివిధ రకాలైన దుకాణదారులు షాపుల ముందు రోడ్డుపై పెట్టిన వస్తువులు తొలగించి వారికి కౌన్సెలింగ్ నిర్వహించారు. ఈసారి ఈ విధంగా చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అనంతరం రోడ్డుపై అస్తవ్యస్తంగా నిలిపిన వాహనాలను తొలగించారు.

గంజాయి ముఠాల ఆగడాలపై నిరసనలు ఉధృతం

(మొదటి పేజీ తరువాయి)

నిలిచిన కె.పెంచలయ్యను హత్య చేసిన వారిని, నిందితులకు అండదండలిచ్చి ప్రోత్సహించిన వారందరిని అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ హత్యపై సిఎం చంద్రబాబు, డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్, హోంమంత్రి అనిత కనీసం ఖండించలేదన్నారు. పెంచలయ్య కుటుంబానికి రూ.50 లక్షల సాయం, భూమి, ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని కోరారు. సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు దోనేపూడి కాశీనాథ్ మాట్లాడుతూ గంజాయి, డ్రగ్స్ మాఫియా ఆటకట్టించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో సిపిఎం సెంట్రల్ సిటీ కార్యదర్శి భూపతి రమణారావు, సిపిఎం కార్పొరేటర్ బోయ సత్యబాబు, ఐద్వా జిల్లా కార్యదర్శి కె.సరోజ, సిపిఎం నాయకులు ఇవి నారాయణ, కె.దుర్గారావు, ఎం.సీతారాములు, ఎం.బాబురావు, వై.సుబ్బారావు, ఎం.సోమేశ్వరరావు, సుబ్బారెడ్డి, పీరుసాయిబ్, చింతల శీను, కృష్ణమూర్తి, సూరిబాబు, తదితరులు పాల్గొన్నారు.

ఎస్ఎఫ్ఐ, ఐద్వా కొవ్వొత్తుల ప్రదర్శన

పెంచలయ్య కేసులో నిందితులను అరెస్టు చేయాలని, ఆయన కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ విజయవాడ లెనిన్ సెంటరులో మంగళవారం సాయంత్రం ఎస్ఎఫ్ఐ, ఐద్వా రాష్ట్ర కమిటీల ఆధ్వర్యాన కొవ్వొత్తుల ప్రదర్శన నిర్వహించారు. ప్లకార్డులు చేతబట్టి నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి కే ప్రసన్నకుమార్, ఐద్వా రాష్ట్ర అధ్యక్షులు శ్రీదేవి మాట్లాడుతూ యువతను మత్తుకు బానిసలుగా చేసి, అడ్డువచ్చిన వారిని కిరాతకంగా చంపుతుంటే రాష్ట్ర ప్రభుత్వం ఏం చేస్తుందని ప్రశ్నించారు. గంజాయికి వ్యతిరేకంగా పోరాడి అమరుడైన పెంచలయ్య కుటుంబాన్ని పరామర్శించే స్థితిలో రాష్ట్ర ప్రభుత్వం లేదన్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా కళ్లు తెరిచి గంజాయి మాఫియా ఆగడాలను అరికట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు రామ్మోహన్, ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు కుమారస్వామి, రాష్ట్ర నాయకులు కిరణ్, వెంకటేష్, నవిత, పవిత్ర, ఐద్వా జిల్లా కార్యదర్శి కాజ సరోజ, నాయకులు గాదె ఆదిలక్ష్మి, ఝాన్సీ తదితరులు పాల్గొన్నారు.

అంబేద్కర్ ఓపెన్ వర్సిటీలో తరగతులు ప్రారంభించాలి

విజయవాడ : అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీలో తరగతులు ప్రారంభించాలని ఇండియన్ అంబేద్కర్ సొసైటీ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ ఉప్పులేటి తారకప్రసాద్ మంగళవారం ఒక ప్రకటనలో ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. టీచింగ్ ఫ్యాకల్టీని నియమించి నిర్మాణాలను చేపట్టాలని కోరారు. యూనివర్సిటీకి వైస్ ఛాన్సలర్‌ను నియమించినా ఇంతవరకు ఏ చర్యలు తీసుకోలేదని పేర్కొన్నారు. విజయవాడలోని అంబేద్కర్ స్మృతి వనం, ఓపెన్ యూనివర్సిటీ పట్ల వివక్ష చూపొద్దని కోరారు. ఈనెల 6న అంబేద్కర్ వర్ధంతిని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని ముఖ్యమంత్రికి విజ్ఞప్తి చేశారు. విజయవాడలో అంబేద్కర్ స్టడీ సర్కిల్‌ను అభివద్ధి చేసి యుపిఎస్‌సి, ఎపిపిఎస్‌సి ఉద్యోగాలకు శిక్షణ ఇవ్వాలని, పిఠాపురంలో స్కూల్ విద్యార్థులను కులం పేరుతో దూషించిన వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు.

81 మంది వాహనదారులకు జరిమానా

ప్రజాశక్తి - విజయవాడ : 2వ, 4వ, 5వ ట్రాఫిక్ పోలీసులు మొత్తం 81 కేసుల్లో మద్యం సేవించి వాహనాలు నడిపిన వారిని మంగళవారం సంబంధిత కోర్టులో ప్రవేశపెట్టారు. న్యాయమూర్తి లెనిన్ బాబు మొత్తం 81 మందిలో 12 మందికి ఒక్కొక్కరికి రూ.15 వేల చొప్పున రూ.1.80 లక్షలు, మిగిలిన 69 మందికి ఒక్కొక్కరికి రూ.10 వేల చొప్పున రూ.6.90 లక్షలు జరిమానాగా విధించారు.

మహారాజశ్రీ అద్దంకి ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి, కోర్టులో

O.S. No: 37/2025

Between:

నూనె శిరీష ....వాది

Vs

మల్లెల చెన్నకేశవులు ఎలియాస్ చెన్నకేశవరావు ...... ప్రతివాది

To

1.మల్లెల చెన్నకేశవులు ఎలియాస్ చెన్నకేశవరావు
S/o లేటు ఆంజనేయులు, ఇందిరానగర్,
అద్దంకి టౌన్, బాపట్ల జిల్లా,
ప్రస్తుత నివాసం:విజయవాడ టౌన్, ఎన్టీఆర్ జిల్లా.

పై నంబరు దావాను వాది దావా పరిహారములు పొందు నిమిత్తం దాఖలు చేసియున్నారు. దావాలో ప్రతివాది అయిన మీకు ఇందును గూర్చి కోర్టు ద్వారా దావా సమన్లు మరియు I.A.No: 38/2025 నంబరు న ఆర్డర్ 38 రూల్ 5 సి.పి.సి ప్రకారం దాఖలు చేసిన పిటిషన్ షెడ్యూలు దాఖలా ఆస్తి తాలూకు అటాచ్ మెంట్ బిఫోర్ జడ్జిమెంట్ ఉత్తర్వులకు సంబంధించి రెస్పాండెంట్ గా చూపబడిన మీకు ఈ విషయమై కూడా కోర్టు ద్వారా ఎన్నిసార్లు నోటీసులు పంపినప్పటికీ తీసుకొనక కాలయాపన చేయుచున్నందున ఈ పత్రిక ప్రకటన ద్వారా మీకు దావా సమన్లు మరియు పై నంబరు I.A.లో నోటీసులు జారీ చేయవలసినదిగా శ్రీ కోర్టు వారు ఉత్తర్వులు ఇచ్చియున్నారు. ఇందు నిమిత్తమై మీకు ఏమైనా అభ్యంతరములు ఉన్నయెడల 24-12-2025వ తేది ఉదయం 10.30 ని:లకు పైకోర్టు వారి ఎదుట స్వయముగా గానీ, వకీల్ ద్వారా గానీ హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొనగలరు. లేనియెడల మీ పరోక్ష మందు విచారించి తీర్మానించబడునని ఇందు మూలముగా తెలియజేయడమైనది.

// శ్రీ కోర్టు వారి అనుమతితో //

అద్దంకి **ఇట్లు**
తేది: 02-12-2025 **పి.రమేష్**
అడ్వకేట్,
అద్దంకి, బాపట్ల జిల్లా.

IN THE HON'BLE COURT OF XI ADDL. CHIEF JUDGE CUM MOTOR ACCIDENTS CLAIMS TRIBUNAL, CITY CIVIL COURT AT :: HYDERABAD

M.V.O.P. No. 1753 of 2024

Between:
Sri E.Ganesh Rep. by his father natural guardian Sri E.Papa ...Petitioner

AND

Ghouse SK & 2 others ...Respondents

To
(R1)
Ghouse SK S/o. Babul, Aged about 39 years, Occ: Driver of Vehicle Lorry bearing No. AP 39 V 8666. R/o. H.No. 3-187, Ramalayam Street, Jaggaiayyapeta, NTR Dist., Andhra Pradesh State - 521 175.

NOTICE

Take Notice that the above claimants filed above OP for compensation against you. The case is posted to 23-12-2025 for your appearance. Hence appear before the above said Court on **23-12-2025** at **10:30** AM or else the matter will be decided as per law.

(BY ORDER OF THE COURT)
C.S. CHOUDARY, M.A., B.L.,
Advocate
H.No. 13-6-439/1/A/29, Balaji Nagar, Gudimalkapur. Hyderabad - 500 006, Telangana State.

ప్రకటన

మహారాజశ్రీ ప్రిన్సిపాల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్), భీమవరం వారి కోర్టులో

E.P.No.5/2025 in FDP No.3/2024 in O.S.No.227/2023

గొట్టుముక్కల శ్రీనివాసరాజు ...DHR/వాది
మరియు
తిరుపతి రమేష్ ...JDR/ప్రతివాది

ప్రతివాది:
తిరుపతి రమేష్, S/o.సత్యనారాయణ,
డోరునెం.3-19 కొండంగి మండలం, కృష్ణా జిల్లా.

పై నెంబరు గ్రంధంలో JDR /ప్రతివాది అయిన తిరుపతి రమేష్ గారు శ్రీయుత కోర్టు వారి ద్వారాను మరియు రిజిష్టరు పోస్టు ద్వారాను నోటీసులు పంపినను తీసుకొనక, అందుకొనక కాలయాపన చేయుచున్నారని, దానిపై శ్రీయుత కోర్టు వారు పేపరు ప్రకటన అనుమతి మంజూరు చేసియున్నారు. శ్రీయుత కోర్టు వారి ఉత్తర్వులు ప్రకారం ది.02-01-2026 తేదీకి వాయిదా అయివున్నది. కావున JDR/ప్రతివాది అయిన తిరుపతి రమేష్ గారు ది.02-01-2026 ఉదయం 10.30 ని॥లకు తమ అభ్యంతరములు స్వయంగా గాని, తమ అడ్వకేట్ గారి ద్వారా గాని శ్రీయుత కోర్టు వారి ఎదుట హాజరై తమ ఆక్షేపణలు తెలియచేసుకొనవలెను. లేనియడల సదరు JDR/ప్రతివాది అయిన తిరుపతి రమేష్ గారిని పరోక్షమున తీర్మానించబడును అని ఇందుమూలముగా తెలియజేయడమైనది.

అల్లూరి వెంకటేశ్వరరావు
ప్రదేశం:భీమవరం వాది తరపు అడ్వకేట్,
తేది.02-12-2025 సెల్: 9848211102

SURNAME CHANGE

I,YELLAGANTLA RAJKUMAR, S/o VEERANNA (OLD NAME), residing at 2nd Floor, 11-6-34, Abdul Azeem Street, Islampet, Vijayawada,NTR District, Andhra Pradesh-520001. My name has been changed to **YALAGANDULA RAJKUMAR,** S/o VEERANNA (New Name). Here after my name is known as **YALAGANDULA RAJKUMAR,** S/o VEERANNA (New Name).

PUBLIC NOTICE

I, Pottapinjara Keerti Priya, daughter of Pottapinjara Premananda Ratnakumar, residing at H.No.23-58 , NSN Dwaraka Apt, Ballemvari St, Prasadampadu, Vijayawada Rural, NTR dist, Andhra Pradesh 521108, hereby declare that my mother's correct name is Pottapinjara Santhimani. However, due to clerical mistake, her name was incorrectly printed as Shanta Mani Pottapinjara in my passport (Passport Number: U3263827).

This notice is issued to confirm that Pottapinjara Santhimani and Shanta Mani Pottapinjara refer to the same person.

బహిరంగ ప్రకటన

మా క్లయింటు శ్రీ సంగటి సంసోను గారి కుమారుడు త్రినాధ్, నివాసం:- నందివాడ గ్రామం, నందివాడ మండలం, క్రిష్ణా జిల్లా వారి సంజాయిషీ మేరకు యావన్మందికి తెలియజేయునది ఏమనగా, మా క్లయింటు, ఈ దిగువ షెడ్యూలు ఆస్తిని, వారి తండ్రి మరియు సోదరడు అయిన 1) శ్రీ సంగటి (లేటు) నాగేశ్వరరావు గారి కుమారుడు సంసోను, 2) శ్రీ సంగటి సంసోను గారి కుమారుడు నరేంద్ర గార్ల ద్వారా రిజిష్టర్డు సెటిల్మెంట్ దస్తావేజు నెం. 20337/2024, తేది. 05/12/2024 గా పొందియున్నారు. సదరు ఆస్తికి సంబంధించిన ఒరిజినల్ లింకు దస్తావేజు అయిన పార్టిషన్ దస్తావేజు నెం. 6469/2017, తేది. 20/12/2017 వారి ఆధీనంలో పోగొట్టుకున్నారని మాకు తెలియజేసినారు. మా క్లయింటు, సదరు ఆసి?పై ముతూట్ ఫైనాన్స లిమిటెడ్ నందు లోను (రుణం) పొందుచున్నారు. కావున సదరు ఆస్థిపై ఎవరికైననూ ఏ విధమైన అభ్యంతరాలు ఉన్న యెడల ఈ ప్రకటన ప్రచురించిన తేది మొదలు (7) ఏడు దినములలోగా ఈ దిగువ తెలిపిన మా అడ్రస్ కి తగిన ఆధారాలతో లిఖితపూర్వకంగా తెలియజేయగలరు, లేని యెడల ఎవరికీ ఏ విధమైన అభ్యంతరాలు లేవని భావించును. గడువు తర్వాత వచ్చు ఏ విధమైన క్లయింలు, అభ్యంతరాలు మా క్లయింట్ ను గాని రుణదాతను గాని ఏ విధంగా స్థిరపరచజాలవని యావన్మందికి తెలియజేయుచున్నాము

షెడ్యూలు ఆస్తి వివరం:-

క్రిష్ణా జిల్లా, గుడివాడ SRO, గుడివాడ మున్సిపల్ 19 వ వార్డు, నందివాడ గ్రామ రీసర్వే నెం. 3/1 రు, డోర్ నెం. 19/42, అసిస్మెంట్ నెం. 1068010140 గల రేకు పైకప్పు గల ఇల్లు చ.గ. 63.33 ఆస్తికి హద్దులు:
తూర్పు: సంగటి లక్ష్మీదేవి వగైరాల ఆస్తి.
దక్షిణం: మున్సపల్ బజారు.
పడమర: మున్సపల్ బజారు.
ఉత్తరం: సంగటి ఏసుపాదం గారి ఆస్తి.

ఇట్లు,
కొండవేటి సర్వేశ్వరరావు,
కొండవేటి అలేఖ్య,
న్యాయవాదులు,
డోరు నెం. 14-482, భగత్ సింగ్ నగర్,
యన్.టి.ఆర్ బస్ స్టాప్ ప్రక్కన,
యనమలకుదురు, విజయవాడ,
ఫోన్. నెం. 9666873334.

గ్రామపంచాయతీ కార్యాలయం, బాపులపాడు

టెండరు ప్రకటన

తేది : 28-11-2025

కృష్ణాజిల్లా, బాపులపాడు మండలం, బాపులపాడు గ్రామ పంచాయతీ పరిధిలో యీ క్రింది పనిని చేపట్టి పూర్తి చేయుటకు అవసరమగు సామాగ్రి సప్లయ్ నిమిత్తం సీల్డు టెండర్లుల ది. 06-12-2025 తేదీ మధ్యాహ్నం 3 గం.లకు పంచాయతీ కార్యదర్శి వారిచేగానీ, వారి అనుమతి పొందిన వారిచేగానీ స్వీకరించబడి, అదేరోజు మధ్యాహ్నం 3-30 గం.లకు హాజరైన టెండరుదార్ల సమక్షంలో తెరువబడును. టెండరు ధరావత్తు చెల్లించని టెండర్లు స్వీకరించబడవు. టెండరు షరతులు, వివరములు గ్రామపంచాయతీ పనిచేయు వేళలలో తెలుసుకొన వచ్చును.

వ.నెం.	పనివివరము	ధరావత్తు
1.	Providing Electrical Connection to the Poles established by the National Highway Authorities on the Divider from Ramalayyam to SN Palem Adda Road for Setting up Central lighting in Bapulapadu Village	Rs. 10,000/-

నోట్ : 1) ఏదైనా కారణం చేత టెండర్లు తిరస్కరించుటకు గ్రామపంచాయతీకి పూర్తి అధికారం కలదు.
2) గ్రామపంచాయతీలో నిధులు వున్నప్పుడు మాత్రమే ప్రయారిటీ ప్రకారం పేమెంటు చేయబడును.
3) టెండరు షెడ్యూలు టెండరు తేదీకి డిపాజిట్ చెల్లించిన తదుపరి పొందవలెను.

సం/- పంచాయతీ కార్యదర్శి,
గ్రామపంచాయతీ, బాపులపాడు, కృష్ణాజిల్లా.

జనవరిలో జాతీయ స్థాయి కబడ్డీ పోటీలు : రాము

ప్రజాశక్తి-గుడివాడ

గుడివాడ పట్టణంలోని ఎన్‌టిఆర్ స్టేడియంలో అండర్-14 జాతీయ స్థాయి కబడ్డీ పోటీలు నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే వెనిగండ్ల రాము తెలిపారు. మంగళవారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో జాతీయస్థాయి కబడ్డీ పోటీల నిర్వహణపై ఎమ్మెల్యే వెనిగండ్ల రాము సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆధ్వర్యంలో జనవరి 19వ తేదీ నుండి ఐదు రోజులపాటు జరుగుతాయన్నారు. జాతీయ స్థాయిలో ప్రతిష్టాత్మకంగా గుడివాడలో జరుగుతున్న పోటీలకు వచ్చే క్రీడాకారులు, కోచ్‌లు, ఫెడరేషన్ పెద్దలకు ఇచ్చే ఆతిథ్యం, రవాణా, వసతి ఏర్పాట్లపై మున్సిపల్ స్పెషల్



అధికారులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే రాము

ఆఫీసర్, ఆర్డీవో బాలసుబ్రమణ్యం, మున్సిపల్ కమిషనర్ మనోహర్‌లతో చర్చించారు. జాతీయస్థాయి పోటీలు నిర్వహించే అవకాశం గుడివాడకు రావడం సంతోషకరమన్నారు. పోటీల్లో దేశంలోని వివిధ రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల నుండి 45 జట్లు వస్తాయని అంచనా వేస్తున్నామన్నారు. క్రీడాకారులకు ఇబ్బందులు తలెత్తకుండా పోటీల నిర్వహణపై ప్రణాళికలు రూపొందిస్తున్నామన్నారు. ఎన్టీఆర్ స్టేడియం సహకారంతో నిర్వహించే పోటీల విజయవంతానికి క్రీడాభిమానులు, దాతలు తమ వంతు సహకారం అందించాలన్నారు. నిర్ణీత సమయంలోపు వచ్చే తుది జట్ల జాబితా అనంతరం పూర్తి వివరాలు వెల్లడిస్తామన్నారు. ఈ సమావేశంలో మున్సిపల్ ఎం.ఈ ప్రసాద్, జాతీయ స్థాయి పోటీల నిర్వహణ కార్యదర్శి ఎస్.గంగాధర్, కమిటీ సభ్యులు ఎన్.రవిబాబు, బి.అనిల్, యం రాంబాబు తదితరులు పాల్గొన్నారు.



దళారులను నమ్మి మోసపోవద్దు

ప్రజాశక్తి-చల్లపల్లి: కలెక్టర్ ఆదేశాల మేరకు చల్లపల్లి మండలంలో 25, 26 తేమ శాతం ఉన్న వరి ధాన్యాన్ని సైతం ప్రభుత్వ నిబంధనలు అనుసరించి కొనుగోలు కేంద్రాల ద్వారా కొనుగోలు చేయటం జరుగుతుందని చల్లపల్లి మండల తాసిల్దార్ బి వనజాక్షి తెలిపారు.. చల్లపల్లి మండలం లక్ష్మీపురం పిఎసిఎస్ ను ఆమె మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో సరిపడా గోనె సంచులు, వాహనాలు అందుబాటులో ఉన్నాయని, దళారుల మాటలు నమ్మి రైతులు తమ ధాన్యాన్ని మద్దతు ధర కంటే తక్కువకు అమ్ముకోవద్దని కోరారు.

పారిశ్రామికవేత్తలకు రాయితీలు

ప్రజాశక్తి-చల్లపల్లి:

ఔత్సాహిక పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించేందుకు వివిధ రాయితీలు అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం అడుగులు ముందుకు వేస్తోందని జిల్లా పరిశ్రమల ప్రోత్సాహక అధికారి వై.నాగేంద్రభూపాల్, ఎంపీడీవో ఆనందకుమారి అన్నారు. ప్రభుత్వ ప్రాధాన్యత రంగంలోని ఎంఎస్ ఎంఈలకు అందించే వివిధ రుణసదుపాయాలు సబ్సిడీల ద్వారా లబ్ధి పొందేందుకు ఉద్యం రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్ తప్పనిసరి అన్నారు. ప్రతి పారిశ్రామిక వేత్త, వ్యాపారవేత్తలంతా తమ యూనిట్స్ కు సంబంధించి ఉద్యం రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్ తప్పనిసరిగా పొందాలని సూచించారు. ప్రభుత్వం అందించు సహకారం ఉపయోగించుకుని ప్రతి నుంచి ఒకరు పారిశ్రామికవేత్తగా మారి లబ్ధి పొందాలని సూచించారు.

పాస్టర్ గురవారెడ్డి మృతి

ప్రజాశక్తి-మొవ్వ: మొవ్వ మండలం కాజా గ్రామంలో గొన్నూరు గురవారెడ్డి (పౌల్ రెడ్డి)(92) అనారోగ్యంతో సోమవారం కాజా గ్రామంలోని తన నివాసంలో తుదిశ్వాస విడిచారు.



ఆయన టైలరింగ్ వృత్తిలో ఉంటూ పాస్టర్‌గా కొనసాగారు. ఆయనకు కుమారుడు, కుమార్తె ఉన్నారు. గురవారెడ్డి మనవడు పామిరెడ్డి కరుణాకర్‌రెడ్డి పెదపూడి హైస్కూల్లో ప్రధానోపాధ్యాయులుగా పనిచేస్తున్నారు. మంగళవారం గురవారెడ్డి అంత్యక్రియలు నిర్వహించారు.

హెడ్ వాటర్ వర్క్స్ పరిశీలన

ప్రజాశక్తి-గుడివాడ: గుడివాడ పురపాలక సంఘం పరిధిలోని 25వ వార్డు నందు ఉన్న హెడ్ వాటర్ వర్క్స్‌ని మున్సిపల్ కమిషనర్ ఎస్ మనోహర్ మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా పాత మంచి నీటి చెరువు గట్టు బ్రీచ్ అయిన ప్రాంతాన్ని పరిశీలించి, రివిట్మెంట్ పనిని పరిశీలించారు. కొత్త మంచినీటి చెరువు గట్టు మొత్తం పరిశీలించి బలహీనంగా ఉన్న ప్రాంతాలను గుర్తించి తీసుకోవాల్సిన చర్యలపై డిప్యూటీ ఇంజనీర్‌తో చర్చించారు. అలాగే కొత్త మంచినీటి చెరువు చుట్టూ ఉన్న పిచ్చి మొక్కల తొలగింపు పనిని పరిశీలించారు. అనంతరం 25వ వార్డు నందు ఉన్న హిందూ స్మశాన వాటికను సందర్శించి ఫిల్లింగ్



చేయాల్సిందిగా అధికారులను ఆదేశించారు. హెడ్ వాటర్ వర్క్స్ నందు గల ఫౌంటెన్‌కి మరమ్మతులు చేసి మనుగడలోకి తీసుకురావాలని ఆదేశించారు. కొత్త మంచినీటి చెరువు గేట్‌కి మరమ్మతులు చేసి బయటి వ్యక్తులు ప్రవేశించకుండా జాగ్రత్త పడాలని సూచించారు.



రోడ్డుపై గుట్టలుగా పాములు?

ప్రజాశక్తి-మచిలీపట్నం అర్బన్: మచిలీపట్నం పరిసర ప్రాంతాల ప్రజలకు తాగునీటి రిజర్వాయర్‌గా ఉన్న పంపులు చెరువు కట్టను ఆనుకుని ఉన్న రోడ్డుపై మంగళవారం పెద్ద సంఖ్యలో పాములు చనిపోయి గుట్టగా కనపడ్డాయి. ఇన్ని పాములు ఈ ప్రాంతానికి ఎలా వచ్చాయో, ఎలా చనిపోయాయో అర్థం కాక స్థానిక ప్రజలు భయాందోళనలకు గురవుతున్నారు. వీటిని చూసిన కొందరు సముద్రంలో మత్స్యకారులు వేటకు వెళ్లేటప్పుడు ఒక్కసారి పెద్ద మొత్తంలో వలకు చిక్కే మెలికల పాములుగా చెబుతున్నారు. జనసంచారం తక్కువగా ఉండే మంచినీటి చెరువు కట్ట పక్కన గుట్టగా దిమ్మరించిపోయి ఉంటారని స్థానికులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. నగరపాలక సంస్థ శానిటేషన్ అధికారులు తక్షణమే స్పందించి వీటిని తొలగించాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

అంకమ్మ తల్లి గుడిలో చోరీ

ప్రజాశక్తి-పామర్రు: స్థానిక బస్టాండ్ సమీపాన ప్రధాన రహదారి ప్రక్కన ఉన్న అంకమ్మ తల్లి దేవస్థానం నందు హుండీలోని నగదును దోచుకెళ్లారు.సోమవారం రాత్రి దొంగలు ఇనుప గునపం సహాయంతో ఆలయ తాళాలు పగలగొట్టి హుండీని ధ్వంసం చేసి అందులోని సుమారు రూ.4 వేల నగదు దోచుకుని వెళ్లినట్లు సీఐ సుభాకర్ మంగళవారం తెలిపారు. ఆలయ కమిటీ చైర్మన్ వర్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి సీసీ ఫుటేజీల ఆధారంగా దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

చంద్రన్న బీమాను పునరుద్ధరించాలి

ప్రజాశక్తి-చల్లపల్లి: చంద్రన్న బీమా పథకాన్ని తిరిగి పునరుద్ధరించాలని ఎస్సీ, ఎస్టీ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర



అధ్యక్షులు దేవరపల్లి సురేష్‌బాబు ప్రభుత్వాన్ని కోరారు. చల్లపల్లి ఎస్టి కాలనీకి చెందిన ఆకుల వెంకటేశ్వర ఇటీవల మరణించగా మంగళవారం కుటుంబసభ్యులను సురేష్ బాబు పరామర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గతంలో కుటుంబ యజమాని మరణిస్తే ప్రభుత్వం మట్టిఖర్చులతో పాటు భీమా పరిహారం కూడా చెల్లించేదని గుర్తు చేశారు. ఆ కుటుంబాలలో అవగాహన లేకపోవడం వల్ల బ్యాంకు ఖాతాలు రెన్యువల్ చేసుకోకపోవడంతో బ్యాంక్ ద్వారా వచ్చే భీమా కూడా అందడం లేదన్నారు.







వరి రైతు కష్టాలు

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు: తుపాను ప్రభావంతో మండలంలో మంగళవారం కురిసిన వర్షానికి రైతులు నానా అగచాట్లు పడ్డారు. తమ చేతికి వచ్చిన ధాన్యాన్ని గూటికి చేర్చుకునేందుకు ఉరుకులు పరుగులు తీశారు. రోడ్డు పొడవునా ఉన్న వరి కుప్పలు, ధాన్యపు బస్తాలపై పరదాలను కప్పారు.



తెలుగు విశ్వవిద్యాలయం వ్యవస్థాపక దినోత్సవ వేడుకలు

ప్రజాశక్తి-మొవ్వ: పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం 40వ వ్యవస్థాపక దినోత్సవ వేడుకలు కూచిపూడి శ్రీ సిద్ధేంద్ర యోగి కూచిపూడి నాట్యకళా పీఠంలో మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా తెలుగు తల్లి విగ్రహం వద్ద పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ ఏలేశ్వరపు శ్రీనివాసులు ఆధ్వర్యంలో నాట్య ప్రదర్శనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ వెంకటేశ్వరరావు, టీచింగ్ అసిస్టెంట్స్ డాక్టర్ వేదాంతం వెంకటదుర్గా భవాని, పసుమర్తి హరినాథ శాస్త్రి, గ్రంథాలయ పాలకులు ఏలేశ్వరపు ఫణికుమార్ పాల్గొన్నారు.


పెదపారుపూడి డిప్యూటీ ఎంపిడిఒగా పూర్ణచంద్రరావు

ప్రజాశక్తి-పెదపారుపూడి : పెదపారుపూడి డిప్యూటీ ఎంపీడీవో(గ్రామ సచివాలయాల పర్యవేక్షణ)గా పి.పూర్ణచంద్రరావు మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా పెదపారుపూడి మండల పరిషత్ కార్యాలయములో ఎంపీడీవో జె.విమాదేవిని కలిసి బాధ్యతలు స్వీకరించారు. పూర్ణ చంద్రరావు పామర్రు మండలం పెదమద్దాలి పంచాయతి కార్యదర్శిగా పనిచేసి ఉద్యోగోన్నతిపై పెదపారుపూడి మండలం డిప్యూటీ ఎంపీడీవో భాధ్యతలు చేపట్టారు.



జగన్‌ను కలిసిన కైలే

ప్రజాశక్తి-పామర్రు: నియోజకవర్గంలో రైతులకు వరి పంటపై గిట్టుబాటు ధర లభించడం లేదని అందుకు తగిన పోరాటం చేసే ప్రయత్నంలో మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్



రెడ్డిని కలిసి విషయాన్ని వివరించినట్లు పామర్రు మాజీ ఎమ్మెల్యే కైలే అనిల్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు.ఈ ఏడాది పంట కాలంలో రెండు తుఫాను నష్టాలను రైతులు ఎదుర్కొన్నారని అరకొరగా దక్కిన ధాన్యానికి మద్దతు ధర రైతులు పొందలేకపోతున్నారని ఆయన అన్నారు.

60 మందికి రగ్గులు పంపిణీ

ప్రజాశక్తి-ఘంటసాల: చలికాలంలో పేదలు పడుతున్న ఇబ్బందులను గుర్తించి వారికి రగ్గులు పంపిణీ చేయడం అభినందనీయమని పలువురు వక్తలు పేర్కొన్నారు. ఘంటసాల మండలం పెద్దగూడెం గ్రామంలో మంగళవారం షించోంజీకి చెందిన సందీప్, అభిషేక్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమం నిర్వహించారు. స్థానిక పాస్టర్లు దానియేలు రాజు, ప్రేమ్ చంద్‌ల సహకారంతో గ్రామంలోని సుమారు 60 మంది వద్దులు, వితంతవులు, నిరుపేదలకు చలి నుంచి రక్షణ పొందేందుకు రగ్గులను పంపిణీ చేశారు. చర్చి యూత్ సభ్యులు నేరుగా ఇళ్ల వద్దకు వెళ్లి, మరికొందరికి చర్చి వద్ద దుప్పట్లను అందజేశారు.



కళలు కలకాలం నిలవాలి : కలెక్టర్ లక్ష్మీశ



ప్రజాశక్తి-విజయవాడ : ఈ నెల 27, 28వ తేదీల్లో విజయవాడలో జరిగే ప్రపంచ తెలుగు కవులు, రచయితల మహా సభలకు జిల్లా అధికార యంత్రాంగం తరపున పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని, కళలు కలకాలం నిలవాలని జిల్లా కలెక్టర్ జి.లక్ష్మీశ అన్నారు. ఆర్ట్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రెండు రోజులపాటు నిర్వహించనున్న ప్రపంచ తెలుగు కవులు, రచయితల మహా సభల విజయవంతానికి చేయూత నివ్వాల్సిందిగా ఆర్ట్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు పొట్లూరి హరికృష్ణ, జీఆర్‌కే పోలవరపు సాంస్కృతి సమితి అధ్యక్షులు గోళ్ల నారాయణరావు మంగళవారం కలెక్టరేట్‌లో కలెక్టర్ లక్ష్మీశను కలిసి విజ్ఞప్తి చేశారు. ఈ సభల్లో పాల్గొనేందుకు ఇప్పటికే 1500 మంది తమ పేర్లు నమోదు చేసుకున్నట్లు తెలిపారు. తుమ్మలపల్లి కళాక్షేత్రంతోపాటు ఐదు వేదికలపై సభలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ కవులు, రచయితలు తమ కళా నైపుణ్యంతో అక్షర సత్యాలతో దేశ ఔన్నత్యానికి ప్రతీకలుగా నిలుస్తున్నారని.. భారతీయ సంస్కృతీ సంప్రదాయాలు, కళా సంపదను భావితరాలకు వన్నె తగ్గని సంపదగా అందించేందుకు ప్రయత్నిస్తున్న ప్రతిఒక్కరికీ, ప్రతి సంస్థకు ప్రభుత్వ పరంగా సహాయ సహకారాలు ఉంటాయని పేర్కొన్నారు. మహా సభల నిర్వహణకు జిల్లా అధికార యంత్రాంగం, పర్యాటక, సాంస్కృతిక శాఖ సహకారం ఉంటుందని తెలిపారు.

పిజిఆర్ఎస్‌లో అర్జీల వెల్లువ

ప్రజాశక్తి-మైలవరం : స్థానిక ఎస్వీఎస్ కళ్యాణ మండపంలో మంగళవారం నియోజకవర్గ స్థాయిలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికకు అర్జీలు వెల్లువెత్తాయి. వివిధ సమస్యలకు సంబంధించి మొత్తం 595 అర్జీలు వచ్చినట్లు అధికారులు తెలిపారు. ఇబ్రహీంపట్నం మండలం నుంచి ఎక్కువ అర్జీలు రావడంతో తహశీల్దార్ వెంకటేశ్వర్లుపై ఎమ్మెల్యే వసంత ఆగ్రహం వ్యక్తం చేశారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో కలెక్టర్ లక్ష్మీశ, ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ ప్రజల సమస్యలకు సత్వర పరిష్కారం లభించేలా చూడాలని అధికారులను ఆదేశించారు. ప్రజలు వ్యయ ప్రయాసలతో జిల్లా కేంద్రానికి రాకుండా నియోజకవర్గంలో తెలియజేసే అవకాశాన్ని పిజిఆర్ఎస్ కార్యక్రమాలు కల్పిస్తున్నాయని తెలిపారు. నిర్ణీత సమయంలో అర్జీలను పరిష్కరించకుండా అలసత్వం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. కార్యక్రమంలో జెసి ఎస్.ఇలకియా, అధికారులు పాల్గొన్నారు.

భవానీ దీక్షల విరమణ ఏర్పాట్లు పరిశీలన



ప్రజాశక్తి - విజయవాడ సిటీ: భవానీ దీక్షల విరమణకు సంబంధించిన పలు ఏర్పాట్లపై దుర్గగుడి ఇఒ శీనా నాయక్ మంగళవారం క్షేత్ర స్థాయిలో పరిశీలన చేశారు. హోమ గుండాలు, క్యూలైన్ల పరిశీలన, స్నానాల రేవులు, కేశఖండనశాల పరిశీలించి త్వరితగతిన ఏర్పాట్లు పూర్తి చేయవలసిందిగా ఇంజనీరింగ్ అధికారులకు ఆదేశాలిచ్చారు. భవానీలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేయాలని అధికారులకు తగు ఆదేశాలు ఇచ్చారు. నాణ్యత పరిణామాలు పట్ల పలు హెచ్చరికలు జారీ చేశారు.

పెన్షన్లు పంపిణీ



ప్రజాశక్తి- విజయవాడ సిటీ:స్థానిక భవానీపురం 40వ డివిజన్‌లో పెన్షన్ పొందుతూ ఇటీవల ఇద్దరు పెన్షన్‌దారులు మృతి చెందారు. రాష్ట్ర ప్రభుత్వం స్పోజ్ పెన్షన్స్ ఇస్తున్న క్రమంలో మృతుల కుటుంబ సభ్యులు పెన్షన్ కోసం దరఖాస్తూ చేసుకున్న నేపథ్యంలో ఇద్దరు వితంతువులకు పెన్షన్స్ మంజూరైంది. దీంతో 40వ టిడిపి అధ్యక్షులు పొనుగుపాటి చిన్న సుబ్బయ్య సచివాలయ సిబ్బందితో కలిసి మంగళవారం లబ్దిదారులకు మంజూరైన పెన్షన్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు ఉప్పులూరి శివాజీ, యూనిట్ ఇంచార్జ్ మన్నం నారాయణరావు, బూత్ కన్వీనర్ అడుసుమల్లి వంశీకృష్ణ, పాల్గొన్నారు.

సైబర్ నేరాలపై విద్యార్థులకు అవగాహన



ప్రజాశక్తి - తిరువూరు : విద్యార్థులు సైబర్ నేరగాళ్ళ వలలో పడకుండా మొబైల్ ఫోన్‌ల వినియోగంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని తిరువూరు సెక్టార్-1 ఎస్ఐ సత్యనారాయణ అన్నారు. మంగళవారం తిరువూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు సైబర్ నేరాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. తల్లిదండ్రులకు తెలియకుండా సెల్‌ఫోన్‌లో వీడియో గేమ్స్ ఆడవద్దని, ప్రస్తుతం మొబైల్ ఫోన్ల ఆధారంగానే పలు నేరాలు జరుగుతున్నందున అప్రమత్తంగా ఉండాలని సూచించారు. డిజిటల్ ఆరెస్టులు, తప్పుడు ఓటీపీ మోసాలతో అక్రమంగా డబ్బులు గుంజే నేరగాళ్ళున్నందున విద్యార్థులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. పోక్సో చట్టం, రోడ్డు ప్రమాదాల నివారణ తదితర అంశాలపై విద్యా ర్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్ర మంలో కళాశాల ప్రిన్సిపాల్ లక్ష్మి, అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

ఎపి కౌశల్ పరీక్షలో ఇందు ప్రతిభ



ప్రజాశక్తి-వత్సవాయి : ఇష్టంతో చదివితే ఎంతటి ఉన్నత శిఖరాలకైనా ఎదగవచ్చని పాఠశాల ప్రధానో పాధ్యాయులు వి.వెంకటేశ్వర రావు అన్నారు. భారతీయ విద్యా మండలి నిర్వహించిన ఎపి కౌశల్ 2025లో లైన్ పరీక్షలో ఎన్టీఆర్ జిల్లా స్థాయిలో వత్సవాయి మండలం కంభంపాడు హైస్కూల్లో 8వ తరగతి చదువుతున్న మంద ఇందు ప్రథమ స్థానం సాధించింది. ఈ సందర్భంగా హెచ్ఎం వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ఇష్టంతో చదివితే ప్రతి విద్యార్థికి పేదరికం అడ్డు కాదని, తల్లిదండ్రులు ఆశయాలను నెరవేర్చాలని అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థిని ఇందూను పలువురు ఉపాధ్యాయులు అభినందించారు



ట్రాఫిక్ నియంత్రణపై స్పెషల్ డ్రైవ్

ప్రజాశక్తి- నందిగామ : నందిగామ ట్రాఫిక్ ఎస్ఐ నరేష్ , ఎస్ఐ శ్రీనివాసరావు ట్రాఫిక్ సిబ్బంది మున్సిపల్ సిబ్బందితో కలిసి మంగళవారం స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. మున్సిపల్ కార్యాలయం నుండి రథం సెంటర్ వరకు తోపుడుబండ్లను రోడ్డుపై పెట్టకుండా ప్రత్యేక చర్యలు తీసుకున్నారు. తోపుడు బండ్ల వ్యాపారులు రోడ్డుపైకి రాకుండా వ్యాపారం చేసుకోవాలని, ట్రాఫిక్‌కు అంతరాయం కలిగించ కూడదని ఎస్ఐ తెలిపారు. ఆటో స్టాండ్ వద్ద ఆటో డ్రైవర్లకు ట్రాఫిక్ ఎస్ఐ నరేష్ కౌన్సిలింగ్ నిర్వహించారు. ఆటో స్టాండ్‌కు కేటాయించిన స్థలాల్లోనే ఆటోలు నిలుపుకోవాలని కోరారు. రోడ్డుపై వాహనాలు విచ్చలవిడిగా నడిపితే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

సిపిఎం సీనియర్ నాయకులు నారాయణ మృతి



ప్రజాశక్తి- విజయవాడ సిటీ : సిపిఎం సీనియర్ నాయకులు నందికల నారాయణ(74) సోమవారం రాత్రి అనారోగ్యంతో కన్నుమూశారు. స్థానిక కేదారేశ్వర పేట, పెజ్జోనిపేటలోని ఆయన నివాసంలో భౌతికకాయాన్ని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సి.హెచ్.బాబూరావు, నాయకులు యువి.రామరాజు, సిపిఎం ఫ్లోర్ లీడర్ బోయి సత్యబాబు సందర్శించి నివాళు లర్పించారు. నారాయణ మృతి పట్ల సిపిఎం తరుపున ప్రగాఢ సంతాపం తెలిపారు. ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా బాబూరావు మాట్లాడుతూ నారాయణ 50 ఏళ్లుగా తాను నమ్మిన సిద్ధాంతాల కోసం తుది శ్వాస వరకు అంకిత భావంతో శ్రమించారని గుర్తు చేశారు. ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రజా ఉద్యమాల్లో చురుగ్గా పాల్గొన్నారని తెలిపారు. రాష్ట్ర కమిటీ సభ్యులు రామరాజు మాట్లాడుతూ నూతన ఆర్థిక విధానాలకు వ్యతిరేకంగా నాటి పోరాటాలలో పలు కళారూపాలు ప్రదర్శించి ఆకట్టుకున్నారని గుర్తు చేశారు. సిపిఎం పశ్చిమ నగర కార్యదర్శి కార్పొరేటర్ బి సత్యబాబు మాట్లాడుతూ స్థానిక 34, 35 డివిజన్లలోని ప్రజా సమస్యల పరిష్కారంతోపాటు అభివృద్ధి కార్యక్రమాల కోసం కృషి చేశారని తెలిపారు. నివాళులర్పించిన వారిలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఈవి నారాయణ, సిపిఎం 34, 35 డివిజన్ల సీనియర్ నాయకులు ఎ.రోశయ్య, ప్రజా వైద్యులు డాక్టర్ బి.వామక్షిరావు, కె హనుమంతరావు, పి.సుబ్బారావు ఉన్నారు.

వాహనాల ఫిట్‌నెస్‌కు పాత ధరలే అమలు చేయాలి



ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : రాష్ట్ర ప్రభుత్వం గూడ్స్ రవాణా వాహనాలపై అమలు చేస్తున్న ఫిట్‌నెస్ ఛార్జీలను పాత పద్ధతిలోనే కొనసాగించాలని న్యూ ఆంధ్ర మోటర్ ట్రక్కర్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి బొడ్డ శేషగిరి డిమాండ్ చేశారు. మంగళవారం ఆటోనగర్ 5వ లైన్లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రవాణా రంగం తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటుందని తెలిపారు. గతంలో ఫిట్‌నెస్ ఛార్జీలు రూ.900 నుంచి రూ.1,400 వరకు మాత్రమే ఉండేవని, ప్రస్తుతం అవి రూ.2,300 నుంచి రూ.33,000 వరకు పెరగడంతో లారీ యజమానులపై తీవ్రమైన ఆర్థికభారం పడుతోందన్నారు. ఫిట్‌నెస్ ఫీజుల పెంపుతో నిత్యావసర వస్తువుల ధరలు పెరిగే అవకాశం ఉందని, ఫలితంగా ప్రజలపై అదనపు భారం పడుతుందని తెలిపారు. రైతులకు కూడా రవాణా ఛార్జీలు పెరగడం వల్ల వ్యవసాయ వ్యయాలు అధికమవుతాయని పేర్కొన్నారు. వాహనాలకు ఫిట్‌నెస్ సర్టిఫికేట్ తప్పనిసరి చేసిన ప్రభుత్వం, వారు నిర్మించే రోడ్లకు కూడా ఫిట్‌నెస్ సర్టిఫికేషన్ ఇవ్వగలదా? అంటూ ప్రశ్నించారు. రవాణా రంగం రాష్ట్రానికి ముఖ్య ఆదాయ వనరుగా ఉన్నప్పటికీ, ప్రభుత్వం చిన్నచూపు చూస్తోందని అసహనం వ్యక్తం చేశారు. జాతీయ రహదారులపై ద్విచక్ర, త్రిచక్ర వాహనాలను నిషేధించి, వాటిని సర్వీస్ రోడ్లపై నడవేలా చర్యలు తీసుకుంటే ప్రమాదాలు గణనీయంగా తగ్గుతాయని అభిప్రాయపడ్డారు. ఈ సమావేశంలో కోశాధికారి డి.వి.నరసింహారావు, ఎన్‌టిఆర్ జిల్లా ఇంచార్జ్ గరికపాటి భాస్కర్‌రావు, తదితరులు పాల్గొన్నారు.

సైన్స్ సబ్జెక్టుపై ఓరియంటేషన్ ప్రోగ్రామ్

ప్రజాశక్తి- నందిగామ : పదవ తరగతి విద్యార్థులకు సైన్స్ సబ్జెక్టుపై ఓరియంటేషన్ ప్రోగ్రామ్‌ను నందిగామ జడ్‌పిహెచ్ఎస్ స్కూల్లో మంగళవారం నిర్వహించారు. ఈ ప్రోగ్రాంలో సి, డి గ్రేడ్ విద్యార్థులకు ఎన్టీఆర్ జిల్లా బయలాజికల్ సైన్స్ ఫోరం తరఫున హ్యాపీ లైఫ్ ఫౌండేషన్ విజయవాడ వారి స్పాన్సర్‌తో ముద్రించబడిన స్టడీ మెటీరియల్‌ను బయాలజీ ఉపాధ్యాయులకు అందజేశారు. ఈ సందర్భంగా బయాలజికల్ సైన్స్ ఫోరం బాధ్యులు యు.సత్యనారాయణ , మేర్లో, ఎన్ఆర్‌పి.ఎస్. రెడ్డి, మక్కా సత్యనారాయణ, బల్ల తాజ్ కుమార్, కోర్స్ డైరెక్టర్ పొదిలి విజయలక్ష్మి , రాంబాబు నాయక్ తదితరులు పాల్గొన్నారు.



పిఎంఎవై పత్రాలు పంపిణీ

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: నిరుపేద కుటుంబాల సొంతింటి కలను సాకారం చేసేందుకు ఉద్దేశించిన ప్రధాన మంత్రి ఆవాస్ యోజన (పిఎంఎవై) 2.0 పథకం కింద ఇళ్ల నిర్మాణానికి మంజూరైన పత్రాలను మంగళవారం స్థానిక ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య మున్సిపల్ కార్యాలయంలో లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ ప్రతిష్టాత్మక కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్రతో కలిసి ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి కుటుంబానికి సొంతిల్లు ప్రాథమిక అవసరమని, పక్కా ఇళ్లు నిర్మించడం ద్వారా ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడటంతో పాటు వారికి భద్రత, గౌరవప్రదమైన జీవితం లభిస్తాయని తెలిపారు. సొంత స్థలం కలిగిన అర్హత గల లబ్ధిదారులకు ఇంటి నిర్మాణం కోసం మొత్తం రూ.2.50 లక్షలు ఆర్థిక సాయాన్ని ప్రభుత్వం అందిస్తోందని స్పష్టం చేశారు.

అనధికార లేఅవుట్లు, ఆక్రమణల తొలగింపునకు చర్యలు : కలెక్టర్

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా)

జిల్లాలోని పట్టణ ప్రాంతాలలో అనధికార లేఅవుట్లను, ఆక్రమణలను తొలగించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ మున్సిపల్ కమిషనర్లను ఆదేశించారు. మంగళవారం జిల్లా కలెక్టర్ నగరంలోని వారి చాంబర్లో మునిసిపల్ కమిషనర్లతో సమావేశం నిర్వహించి వ్యర్థ పదార్థాల తొలగింపు, ఇంటింటి చెత్త సేకరణ, ఇంటిలోనే కంపోస్ట్ తయారీ, పెరటి తోటల పెంపకం, ఒకసారి వాడి పడేసే ప్లాస్టిక్ నిషేధం అమలు, చెత్తను వేరుపరచుట, నీటి సరఫరా, పట్టణ ఆరోగ్య కేంద్రాల నిర్మాణం తదితర అంశాలపై సుదీర్ఘంగా సమీక్షించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పట్టణ ప్రాంతాల్లో అనధికార ఆక్రమణలను లేఅవుట్లను క్రమబద్ధీకరించుకునేందుకు ప్రభుత్వం మంచి అవకాశం కల్పిస్తూ మార్చి వరకు గడువు ఇచ్చిందన్నారు. ఆ నిర్ణీత గడువులోగా ఆక్రమణదారులు క్రమబద్ధీకరించుకోవాలన్నారు.



అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్ బాలాజీ

క్రమబద్ధీకరణ కోసం దరఖాస్తులు చాలా తక్కువగా రావడంతో జిల్లా కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేస్తూ వెంటనే ఆక్రమణదారుల జాబితా పరిశీలించి అందరికి నోటీసులు జారీ చేయాలన్నారు. ఎవరైనా స్పందించకపోతే జెసిబి లతో నిర్దాక్షిణ్యంగా తొలగించేందుకు సిద్ధం కావాలని కలెక్టర్ స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. అలాగే మచిలీపట్నం డంపింగ్ యార్డ్‌లోని పాత వ్యర్థాలను పూర్తిస్థాయిలో తొలగించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని అన్నారు. మచిలీపట్నంలోని నారాయణపురం, గుడివాడలోని ధనియాల పేట బేతవోలు లో త్వరితగతిన పట్టణ ఆరోగ్య కేంద్రాలను నిర్మాణం పూర్తి చేయాలన్నారు. తాడిగడపలో మంజూరైన కానూరు ఆరోగ్య కేంద్రం నిర్మాణానికి సత్వరమే స్థలం గుర్తించాలన్నారుచెత్త నుండి కాంపోస్టు తయారు చేసేందుకు తగిన చర్యలు తీసుకోవాలన్నారు. పెడనలో 3 సివేజి ట్రీట్మెంట్ ప్లాంట్లు, ఉయ్యూరులో 2 ట్రీట్మెంట్ ప్లాంట్లకు అవసరమైన స్థలాలను వెంటనే గుర్తించాలన్నారు .ఈ సమావేశంలో మచిలీపట్నం మున్సిపల్ కమిషనర్ బాపిరాజు, సహాయ కమిషనర్ గోపాల్ రావు, గుడివాడ ఉయ్యూరు తాడిగడప పెడన మున్సిపల్ కమిషనర్లు మనోహర్, రామారావు, నజీర్, రామాంజనేయులు జిల్లా ప్రజారోగ్య ఇంజనీరింగ్ అధికారి ప్రవీణ్ తదితర అధికారులు పాల్గొన్నారు.



పెంచలయ్యకు నివాళి

ప్రజాశక్తి-తోట్లవల్లూరు: మండలంలోని గరికపర్రులో మంగళవారం నెల్లూరు జిల్లా ప్రజా కళాకారుడు, సిపిఎం సభ్యులు పెంచలయ్య చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం కార్యదర్శి బుల్లయ్య, మెరుగు ఆదిశేషు, కే.ప్రభుదాసు, నాగరాజు, ఎం నాగరాజు, పిఎన్ఎం జిల్లా అధ్యక్షులు ఖమ్మం కొండలబాబు తదితరులు పాల్గొన్నారు.

జనాభా ప్రాతిపదికన పంచాయతీలకు గ్రాంట్లు

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా): జిల్లాలోని గ్రామ పంచాయతలకు వివిధ నిధులను సమన్వయపరచి కేటాయించే ప్రక్రియను పారదర్శకంగా పూర్తి చేయబడిందని జిల్లా పంచాయతీ శాఖ అధికారి డాక్టర్ జె.అరుణ తెలిపారు. జనాభా ప్రాతిపదికగా గ్రామ పంచాయతీలకు గ్రాంట్లు సర్దుబాటు చేయడం జరిగిందన్నారు. అలాగే సర్పంచ్ గౌరవ వేతనాలకు సంబంధించి కూడా సర్దుబాటు చేశామన్నారు. ఈ ఆర్థిక సర్దుబాట్ల ద్వారా గ్రామ పంచాయతలకు అందించే స్వపరిపాలన వనరులు మరింత బలపడి, స్థానిక అభివృద్ధి కార్యక్రమాలు వేగవంతం కానున్నాయని పంచాయతీల స్థాయిలో అభివృద్ధి పనులు సమర్థవంతంగా అమలు కావడానికి ఈ నిధులు ఎంతో తోడ్పాడు అందిస్తాయని తెలిపారు.





పొడి చెత్తకు కిరాణా వస్తువులు

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు: పొడి చెత్త ఇస్తే ప్రజలకు కిరాణా వస్తువులను అందించే కార్యక్రమానికి విశేష ప్రజా స్పందన లభిస్తోందని గుడ్లవల్లేరు గ్రామ కార్యదర్శి ఏజేఎల్ నరసింహారావు అన్నారు. స్వచ్ఛ రథం మంగళవారం మండలంలోని గుడ్లవల్లేరులోని జేమ్స్‌పేట ఒకటో వార్డులో పర్యటించింది. గ్రామంలోని ప్రజలందరూ తమ ఇళ్లలోని ప్లాస్టిక్, ఓల్డ్ బుక్స్, స్టీల్, కార్డ్ బోర్డు, అల్యూమినియం, ఐరన్, పేపర్ వంటి తమ పొడి చెత్త(డ్రై వేస్ట్) స్వచ్ఛ రథానికి అందజేశారు. ఆ పొడి చెత్తకు బదులుగా పప్పు, ఉప్పు, కారం, సబ్బు వంటి కిరాణా వస్తువులు పొందారు.

ఎంవి కృష్ణారావుకు నివాళి

ప్రజాశక్తి-అవనిగడ్డ: దివిసీమకు ప్రపంచ ప్రఖ్యాతి తెచ్చిన మహనీయుడు ఎంవి కృష్ణారావు అని గుత్తికొండ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, టిడిపి నాయకులు గుత్తికొండ కళ్యాణ్ అన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ మంత్రి మండల వెంకటకృష్ణారావు శత జయంతి వేడుకలు పురస్కరించుకొని మంగళవారం వంతెన సెంటర్లో కృష్ణారావు విగ్రహానికి నియోజకవర్గ యువ నాయకులు మండలి వెంకట్రామ్‌తో కలిసి ఘంటసాల మండలం తెలుగురావు పాలెం గ్రామానికి చెందిన టిడిపి నేత గుత్తికొండ కళ్యాణ్ పూలదండలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు పైడిపాముల నెహ్రూ, అరుం బాక రవి, టిసి డైరెక్టర్ గుత్తికొండ వెంకట హేమ కుమార్, గుత్తికొండ సీతారామాంజనేయులు, వెనిగళ్ల వెంకట్రావు, పర్వతనేని లవకుశ మురళీకృష్ణ పాల్గొన్నారు.

ఆటో అదుపు తప్పి డ్రైవర్ మృతి

ప్రజాశక్తి-పమిడిముక్కల: మంటాడ వద్ద ఆటో అదుపుతప్పి చెరువులో పడడం వల్ల ఆటో డ్రైవర్ మృతిచెందాడు.



మంటాడ నుండి వీరంకిలాకులకు ఇద్దరు మహిళలను మహిళలను ఆటో ఎక్కించుకుని వెళుండగా ఆటో బోల్తా పడింది. ఈ ఘటనలో ఆటో డ్రైవర్ కృష్ణాపురం శివారు ముసలినయపాలెంకి చెందిన దేశి నాగరాజు (50) చెరువులో పడి మృతిచెందాడు. మహిళలను స్థానికులు రక్షించి ఉయ్యూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

స్క్రబ్‌టైఫస్ నివారణకు చర్యలు : డిఎంహెచ్ఒ

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా):



స్క్రబ్ టైఫస్ కేసులు పెరుగుతున్న నేపథ్యంలో జిల్లా పరిస్థితిని నిశితంగా పరిశీలిస్తూ నివారణ చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ పి.యుగంధర్ తెలిపారు. అక్టోబర్, డిసెంబర్ మధ్య కాలంలో జిల్లాలో ఆరు పాజిటివ్ కేసులు నమోదయ్యాయన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో వ్యవసాయ పనులు చేసే వారి జ్వర కేసుల్లో ఈ వ్యాధి ఎక్కువగా గుర్తించబడుతున్నట్లు తెలిపారు. బాక్టీరియా వల్ల చిగర్ మైట్ కాటుతో సోకే ఈ వ్యాధి ఆరు నుంచి 21 రోజుల్లో జ్వరంగా మొదలవుతుందని, అధిక జ్వరం, తలనొప్పి, శరీర నొప్పులు, కాటు దగ్గర నల్లటి పూత (ఎస్కార్) ముఖ్య లక్షణాలని చెప్పారు. జ్వర కేసులపై అన్ని ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రత్యేక నిఘా కొనసాగుతుందని, అనుమానిత రోగులకు వెంటనే యాంటీబయాటిక్ చికిత్స ప్రారంభించేందుకు మార్గదర్శకాలు జారీ చేసినట్లు తెలిపారు. డాక్సిసైక్లిన్, అజిత్రోమైసిన్ వంటి మందులు సమృద్ధిగా అందుబాటులో ఉన్నాయన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ఎం ఎల్ హెచ్‌పి, ఏఎన్ఎం, ఆశాలతో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పంటపొలాల్లో పూర్తి చేతి బట్టలు, బూట్లు ధరించడం, పురుగుల కాటు నివారణ రిపెలెంట్లు వాడడం, దోమ తెరలు ఉపయోగించడం తప్పనిసరన్నారు. మూడు రోజులకు మించి జ్వరం కొనసాగితే లేదా ఎస్కార్ కనిపిస్తే వెంటనే ప్రభుత్వ ఆసుపత్రిని సంప్రదించాలని, ముందస్తు గుర్తింపు, సమయానుకూల చికిత్సతో స్క్రబ్ టైఫస్ పూర్తిగా నయం అవుతుందన్నారు. కాబట్టి ప్రజలు ఈ వ్యాధి పట్ల అవగాహన కలిగి ఉండి ,పై లక్షణాలు కనిపిస్తే వెంటనే దగ్గరలోనే ప్రభుత్వ ఆసుపత్రులలో చికిత్స పొందాలని సూచించారు.

బాలోత్సవంలో విశ్వభారతి విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి-గుడివాడ: ఇటీవల గుడివాడ పట్టణంలో నిర్వహించిన బాలోత్సవం కార్యక్రమంలో విశ్వభారతి ఇంగ్లీష మీడియం స్కూల్ విద్యార్థులు ప్రతిభ కనబరచి వివిధ పోటీలలో విజేతలుగా నిలిచినట్లు పాఠశాల వ్యవస్థాపకులు పొట్లూరి శ్రీమన్నారాయణ తెలిపారు. మంగళవారం స్థానిక రాజేంద్రనగర్‌లో విశ్వభారతి స్కూల్‌లో వివిద పోటీలలో విజయం సాధించిన విద్యార్థులకు అభినందన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అత్యధిక సంఖ్యలో వాస్యరచన, వక్తృత్వం, చిత్రలేఖనం, దేశభక్తి గీతాలాపన, జానపద నృత్యం, కోలాటం, మొదలైన సాంస్కృతిక పోటీలలో విశ్వభారతి విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని బహుమతులు కైవసం చేసుకున్నట్లు తెలిపారు.



రేపటి నుండి కెయులో కృష్ణా తరంగ్

ప్రజాశక్తి-మచిలీపట్నం రూరల్: ఈ నెల 4, 5, 6 తేదీలలో కృష్ణా విశ్వవిద్యాలయంలో కృష్ణా తరంగ్ నిర్వహిస్తున్నట్లు వైస్ ఛాన్సలర్ ఆచార్య కె రాంజీ తెలిపారు. మంగళవారం కె యూ సెనెట్ హాల్లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత లో పోటీతత్వం, సజనాత్మక ను వెలికితీయడానికి ఉవజనోత్సవాలు దోహదం చేస్తాయని అన్నారు. మూడు రోజుల పాటు జరిగే ఈ కార్యక్రమాలను ముఖ్య అతిథిగా మాజీ ఉప రాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్యానాయుడు పాల్గొని ప్రారంభిస్తారని



తెలిపారు. ప్రత్యేక అతిథులుగా రాష్ట్ర మంత్రి కొల్లు రవీంద్ర,అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ పాల్గొంటారని తెలిపారు. కృష్ణా విశ్వవిద్యాలయం పరిధిలోని 144 కళాశాలకు చెందిన విద్యార్థులు పాల్గొంటారన్నారు. ఉదయం 9 గంటలకు ప్రారంభమైన కార్యక్రమాలు సాయంత్రం 5 గంటల వరకు జరుగుతాయని తెలిపారు. మొదటి రోజు ఫోక్ డాన్స్,క్లాసికల్ డాన్స్, మిమిక్రీ , జనరల్ క్విజ్,కార్టూనింగ్,క్లే మోడలింగ్ పై పోటీలు జరుగుతాయని తెలిపారు. ఈ కార్యక్రమం లో రెక్టార్ ఆచార్య ఎం వి బసవేశ్వరరావు మాట్లాడుతూ అశ్లీలతకు తావులేకుండా యువతలో సంస్కృతి, సంప్రదాయ బద్ధంగా ఉండే సాంస్కతిక కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. రిజిస్ట్రార్ ఆచార్య ఎన్ ఉషా, ప్రోగ్రామ్ కో ఆర్డినేటర్లు ఈ దిలీప్,నవీన లావణ్య లతా, సుశీల, కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్ పి వి బ్రహ్మచారి తదితరులు పాల్గొన్నారు. అనంతరం కృష్ణా తరంగ్ పోస్టర్‌ను ఆవిష్కరించారు.

చెక్కులు పంపిణీ

ప్రజాశక్తి-అవనిగడ్డ: ముఖ్యమంత్రి సహాయనిధి ఆర్థిక సహాయం చెక్కులను మంగళవారం ఎమ్మెల్యే బుద్ధప్రసాద్ తన కార్యాలయంలో అందజేశారు. 50 మంది లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ ద్వారా మంజూరైన రూ.51,89,869 ఆర్థిక సహాయం చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బుద్ధ ప్రసాద్ మాట్లాడుతూ అత్యవసర వైద్య ఖర్చుల కోసం ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి సహాయం కోరుతూ పేదల సమర్పించే దరఖాస్తులను రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సాధ్యమైనంత వేగంగా ఆమోదిస్తూ పేదలకు సహాయం చేస్తున్నారని తెలిపారు.



రైతులు ఆందోళన చెందొద్దు

ప్రజాశక్తి-మొవ్వ: మొవ్వ మండలంలో చినముత్తేవి, ఆవురుపూడి, మొవ్వ, కోసూరు, కాజా గ్రామాల్లో తాసిల్దార్ కే మస్తాన్, మండల స్పెషల్ ఆఫీసర్ పర్యటించారు. గ్రామాల్లోని రైతులతో మాట్లాడుతూ రైతు సేవా కేంద్రాల ద్వారా ఆన్లైన్ చేసుకునే వారికి సంచులు అందించడం జరిగిందన్నారు. ధాన్యాన్ని రైతు సేవ కేంద్రాల ద్వారా కొనుగోలు చేయడం జరుగుతుందని రైతులకు వివరించారు. ధాన్యాన్ని ఎప్పటికప్పుడే రైతుల నుంచి సమాచారం తీసుకుని రైతు సేవ కేంద్రాల ద్వారా మిల్లర్లకి పంపించడం జరుగుతుందన్నారు. రైతుకు ఎలాంటి నష్టం వాటిల్లకుండా రంగు మారిన ధాన్యాన్ని కూడా గిట్టుబాటు ధర కల్పించడం జరుగుతుందన్నారు. రైతులందరూ ఆందోళన పడాల్సిన అవసరం లేదని దళారుల మాటలు నమ్మి ధాన్యాన్ని అమ్ముకోవద్దని సూచించారు.



పింఛన్లు పంపిణీ



ప్రజాశక్తి -చందర్లపాడు: కూటమి ప్రభుత్వం ప్రజా సంక్షేమానికి తొలి ప్రాధాన్యత కల్పిస్తూ పేదలకు భరోసా కల్పించేందుకే పెన్షన్ల ప్రక్రియ చేపట్టిందని చందర్లపాడు మాజీ జెడ్పిటిసి, కోనాయపాలెం పీఏసిఎస్ బ్యాంకు చైర్మన్ వాసిరెడ్డి ప్రసాద్ వ్యాఖ్యానించారు. కోనాయపాలెం పీఏసిఎస్ బ్యాంకు చైర్మన్ వాసిరెడ్డి ప్రసాద్ మంగళవారం కోనాయపాలెంలో పర్యటించి నూతనంగా మంజూరైన పెన్షన్‌లను లబ్ధిదారులకు అందించారు. ఈ సందర్భంగా వాసిరెడ్డి మాట్లాడుతూ సంక్షేమ పథకాల అమలులో కూటమి ప్రభుత్వం చరిత్రలో నిలిచిపోతుందని స్పష్టం చేశారు.

శిథిలమైన భవనం పరిశీలన



ప్రజాశక్తి-మైలవరం : మైలవరం మండలం కొత్త చంద్రగూడెంలోని మండల పరిషత్ మోడల్ ప్రాథమిక పాఠశాల భవనం శిథిలావస్థకు చేరుకొని కూలేందుకు సిద్ధంగా ఉంది. మంగళవారం పంచాయతీరాజ్ ఇఇ బాపురెడ్డి భవనాన్ని పరిశీలించారు. శిథిలావస్థలో ఉన్న పాఠశాల భవనాన్ని కూలగొట్టేందుకు అంచనాలు రూపొందించాలని ఇంజనీరింగ్ అధికారులకు సూచించారు. పాఠశాలకు అవసరమైన ప్రహరీ గోడ నిర్మాణం చేపట్టాలని ఎంపిపి చైర్మన్ కే.నవ్య శ్రీ ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు శీలం బ్రహ్మయ్య, ఎ.శివరాం ప్రసాద్, చండగూడెం పిఎసిఎస్ అధ్యక్షులు మోర్ల రోశాలు తదితరులు పాల్గొన్నారు.

ఓటు నమోదు, పరిసరాల శుభ్రతపై ర్యాలీ



ప్రజాశక్తి-మైలవరం : ఎల్‌బిఆర్‌సిఇ దత్తత గ్రామమైన మండలంలోని మరుసుమల్లి గ్రామంలో నిర్వహిస్తున్న స్పెషల్ క్యాంపు రెండో రోజు మంగళవారం కూడా కొనసాగింది. ఎల్‌బిఆర్‌సిఇ ఎన్‌ఎస్‌ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో మండల పరిషత్తు ప్రాథమికోన్నత పాఠశాలలో స్వచ్ఛభారత్, ఓటు నమోదు రిజిస్ట్రేషన్ గురించి విద్యార్థులకు, గ్రామస్తులకు ఇంటింటికి తిరిగి వివరించారు. పరిసరాల శుభ్రత గురించి ఎన్‌ఎస్‌ఎస్ వలంటీర్లు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రాం అధికారి శివహరి ప్రసాద్, ప్రధానోపాధ్యాయులు వరప్రసాద్, ఎన్‌ఎస్‌ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.

బాలోత్సవం గోడ పత్రిక ఆవిష్కరణ



ప్రజాశక్తి - తిరువూరు : జనవరి 3న జరగనున్న తిరువూరు బాలోత్సవం (4వ పిల్లల పండుగ) గోడ పత్రికను ఆర్‌డిఒఒ కె.మాధురి మంగళవారం ఆవిష్కరించారు. రెవెన్యూ డివిజన్ కార్యాలయంలో పిల్లల పండుగ ఆహ్వాన పత్రికను బాలోత్సవ కమిటీ సభ్యుల సమక్షంలో ఆమె ఆవిష్కరించారు. తిరువూరు శ్రీవాహినీ ఇంజనీరింగ్ కళాశాలలో జరగనున్న నియోజకవర్గ స్థాయి తిరువూరు బాలోత్సవానికి ఎంతో విశిష్ఠత ఉంటుందని బాలోత్సవం సభ్యులు తెలిపారు. విద్యార్థుల్లో సృజనాత్మక ఆలోచనలు పెంపొందించడానికి బాలోత్సవాలు ఎంతో దోహదం చేస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో బాలోత్సవ కమిటీ సభ్యులు కె.పాపారావు, నాగమల్లేశ్వరావు, పాకాల రామకృష్ణ, కె.వి.ఆర్.ఆంజనేయులు, ఎస్.డి.సుభాని తదితరులు పాల్గొన్నారు.

సిఐటియు మహాసభను జయప్రదం చేయాలి



ప్రజాశక్తి-కంచికచర్ల : విశాఖపట్నంలో ఈ నెల 30 నుండి జనవరి 4వ తేదీ వరకు జరుగనున్న సిఐటియు అఖిల భారత మహాసభను జయప్రదం చేయాలని యూనియన్ జిల్లా కార్యదర్శి ఎ కమల పిలుపునిచ్చారు. ఈ మేరకు మహాసభ జయప్రదం కోరుతూ మంగళవారం కంచికచర్ల, పెండ్యాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలల్లో మహసభల గోడ పత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కమల మాట్లాడుతూ.. ఈ మహాసభకు దేశంలో అన్ని రాష్ట్రాల నుంచి కార్మికుల సమస్యలు, వారి హక్కుల కోసం పోరాడుతున్న నాయకులు, ప్రతినిధులు పాల్గొంటున్నారని తెఇపారు. జనవరి 4న విశాఖలో జరగనున్న బహిరంగ సభ, ప్రదర్శనలో అన్ని రంగాల కార్మికులు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. వ్యవసాయ కార్మిక సంఘం ఎన్‌టిఆర్ జిల్లా కార్యదర్శి కోట కళ్యాణ్ మాట్లాడుతూ.. ఈ మహాసభలో కార్మికులకు తీవ్ర నష్టం కలిగే నాలుగు లేబర్ కోడ్‌లకు వ్యతిరేకంగా పోరాటం రూపొందిస్తారని తెలిపారు. కార్మికులకు వేతనాల పెంపుపై చర్చించి, కాంట్రాక్ట్ అవుట్ సోర్సింగ్ కార్మికులకు శాశ్వత ఉద్యోగులుగా గుర్తించాలని ఆందోళనలను రూపకల్పన చేస్తారన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు కంచికచర్ల మండలం కన్వీనర్ బి.భూషణం, కంచికచర్ల, పెండ్యాల ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

4న కంచికచర్ల మండల పరిషత్ సమావేశం

ప్రజాశక్తి-కంచికచర్ల : కంచికచర్ల మండల పరిషత్ సర్వసభ్య సమావేశం డిసెంబర్ 4న స్థానిక మండల పరిషత్ కార్యాలయ సమావేశం హాల్లో జరుగుతుందని ఎంపిడిఒ డి.వెంకటేశ్వర రావు మంగళవారం తెలిపారు. ఎంపిపి షేక్ మలక్ బషీర్ అధ్యక్షతన జరిగే సమావేశంలో అధికారులు, ఎంపిటిసిలు, సర్పంచ్‌లు హాజరు కావాలని విజ్ఞప్తి చేశారు.

అన్నదానం

ప్రజాశక్తి - రెడ్డిగూడెం : రెడ్డిగూడెం మండలం రెడ్డిగూడెం గ్రామంలో ఫ్రెండ్స్ సర్వీస్ సొసైటీ స్వచ్ఛంద సేవా సంస్థ కార్యాలయంలో నిరుపేదలకు మంగళవారం అన్నసంతర్పణ జరిగింది. రామాపురానికి చెందిన పాస్టర్ సొంగా అబ్రహం జ్ఞాపకార్థం వారి కుమార్తెలు బంకా సత్యశ్రీ, ప్రత్తిపాటి సుష్మా షారోను ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో సంస్థ నిర్వాహకులు చాట్ల విజయకుమార్, డైరెక్టర్ హన్న పాల్గొన్నారు.



సిఎం సహాయనిధి చెక్కులు పంపిణీ

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: జగ్గయ్యపేట నియోజకవర్గంలో 87 మందికి రూ.54,11,472 సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను మంగళవారం ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) లబ్ధిదారులకు అందజేశారు. పట్టణంలోని తన కార్యాలయంలో ఎమ్మెల్యే రాజగోపాల్ మాట్లాడుతూ.. ప్రజలకు ఎటువంటి ఆర్థిక ఇబ్బందులు లేకుండా ప్రజలందరూ ఆరోగ్యంగా ఉండాలని, ఆరోగ్యాంధ్రప్రదేశ్ సాధనే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు.

సమస్యల పరిష్కారానికి వినతి



ప్రజాశక్తి-మైలవరం : ఎన్నో ఏళ్లుగా అపష్కృతంగా ఉన్న సమస్యలను పరిష్కరించాలని సిపిఎం మండల కార్యదర్శి సిహెచ్ సుధాకర్ ఆధ్వర్యంలో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు పివి ఆంజనేయులు నేతృత్వంలో జిల్లా కలెక్టర్ లక్ష్మీశ, జాయింట్ కలెక్టర్ ఇలాకియా, శాసనసభ్యులు వసంత కృష్ణ ప్రసాద్‌కు వినతి పత్రాలు అందజేశారు. స్థానిక ఎస్వీఎస్ కళ్యాణ మండపంలో మంగళవారం మైలవరం నియోజకవర్గస్థాయి ప్రజా సమస్యల పరిష్కార వేదిక (ప్రజా దర్బార్) నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం నాయకులు చంద్రగూడెం గ్రామంలో 40 ఏళ్లకుపైగా సాగు చేసుకుంటున్న భూములకు పట్టాలు ఇవ్వాలని, గణపవరం గ్రామానికి చెందిన ఆక్రమిత భూమిని స్వాధీనం చేసుకోవాలని, సాగు చేసుకుంటున్నా దళితులకు పట్టాలు ఇవ్వాలని, పూరగుట్ట సర్వే నెంబర్ 321/10లో సాగు చేసుకుంటున్న దళితులకు సాగు పట్టాలు ఇవ్వాలని, 100 శాతం వికలాంగులకు సాధారణ వికలాంగుల పెన్షన్ ఇస్తున్నారని అలాంటి వారికి పూర్తి వికలాంగ పెన్షన్ అందించాలని, చిలుకూరి వారి గూడెం గ్రామం వద్ద వంతెన నిర్మాణం చేపట్టాలని, తదితర సమస్యలతో అర్జీ దారులతో కలిసి సిపిఎం నాయకులు కలెక్టర్, జాయింట్ కలెక్టర్, ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు.

కొండపల్లి మున్సిపల్ కో ఆప్షన్ సభ్యుల ఎన్నిక




ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం: కొండపల్లి మున్సిపాలిటీ కో ఆప్షన్ సభ్యుల ఎన్నిక ప్రక్రియ మంగళవారం కొండపల్లి మున్సిపాలిటీలో జరిగింది. ఇందులో పరిపాలనలో ప్రత్యేక పరిజ్ఞానం అనుభవం కలిగిన విభాగ కింద 4 దరఖాస్తులు, మైనారిటీ జనరల్ విభాగం కింద 3, మైనారిటీ మహిళ విభాగం కింద 2 దరఖాస్తులు మొత్తం 9 దరఖాస్తులు అందాయి. అర్హతకు సంబంధించిన పత్రాలు సమర్పించని కారణంగా దరఖాస్తులను ఉపసంహరించుకున్న వారిని మినహాయించి ముగ్గురిని కో ఆప్షన్ సభ్యులుగా ఎన్నిక చేశారు. ఎన్నిక ప్రారంభ సమయానికి కొండపల్లి మున్సిపాలిటీ లో కీలక పరిణామం చోటు చేసుకుంది. సమావేశానికి కౌన్సిలర్‌లు గైర్హాజరు కావడంతో మున్సిపల్ అధికారులు కోరం కోసం ఎదురుచూసిన పిమ్మట ఆలస్యంగా 15 మంది కౌన్సిలర్‌లతో ఎన్నిక నిర్వహించారు. కొండపల్లి మున్సిపల్ కో - ఆప్షన్ సభ్యులుగా షేక్ మహబూబ్ సుభాని (టీడీపీ), యర్రంశెట్టి నాని (జనసేన), షేక్ నగీనా (బీజేపీ) ఏకగ్రీవంగా ఎన్నుకోన్నారు. కో ఆప్షన్ ఎన్నికను పురపాలక కార్యాలయంలో చైర్మన్ చిట్టిబాబు, ఇన్ ఛార్జ్ కమిషనర్ వెంకటరత్నం ఆధ్వర్యంలో నిర్వహించారు. కో ఆప్షన్ సభ్యులకు ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణ ప్రసాదు నియామక పత్రాలు అందించారు. ఈ కార్యక్రమంలో మైలవరం నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జి అక్కల రామ్మోహనరావు (గాంధీ), బీజేపీ మైలవరం నియోజకవర్గ ఇంఛార్జి నూతులపాటి బాలకోటేశ్వరరావు (బాల), నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కంప చెట్లు తొలగింపు



ప్రజాశక్తి-జగ్గయ్యపేట: పట్టణంలో 5వ వార్డులోని వైవై కాలనీ, ఆర్టీసీ కాలనీ, స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్, వట్టెం సాంబశివరావు వీధిలో రాకపోకలకు ఇబ్బందిగా ఉన్న కంప చెట్లను మున్సిపల్ ఆధికారులు మంగళవారం జెసిబి సాయంతో తొలగించారు. స్థానిక ప్రజల ఫిర్యాదు మేరకు మున్సిపల్ కౌన్సిలర్ వట్టెం మనోహర్, మున్సిపల్ ఎఇ ప్రవీణ్ కంపచెట్లను తొలగించే కార్యక్రమం చేపట్టారు. ఖాళీ స్థలాల్లోకి వరద, మురుగు నీరు చేరి కంపచెట్లు విపరీతంగా పెరిగాయని, దీంతో పాములు, విష పురుగులు సంచరిస్తున్నాయని, ఖాళీ స్థలం యజమానులు వారి స్థలాలను మెరక చేసుకునే విధంగా చేయాలని మున్సిపల్ కౌన్సిలర్ వట్టెం మనోహర్ అధికారులకు సూచించారు.

ఎంఎస్‌ఎంఇలకు భూమి కేటాయించాలి



ప్రజాశక్తి-జగ్గయ్యపేట: జగ్గయ్యపేటలో ఎమ్ఎస్ఎమ్ఇల ఏర్పాటుకు భూమి కేటాయింపులో సహకారం అందించి ఎన్‌టిఆర్ జిల్లాను ఎమ్ఎస్ఎమ్ఇ పరిశ్రమల ప్రధాన హబ్‌గా తీర్చిదిద్దే కార్యక్రమంలో భాగస్వామ్యం కావాలని రాష్ట్ర విద్య, ఐటి శాఖ మంత్రి నారా లోకేష్‌ను విజయవాడ ఎంపి కేశినేని శివనాథ్ కోరారు. ఢిల్లీ పర్యటనలో భాగంగా మంగళవారం పార్లమెంట్‌లోని టిడిపి పార్లమెంటరీ పార్టీ కార్యాలయానికి విచ్చేసిన నారా లోకేష్‌కు ఎంపి శివనాథ్ వినతి పత్రం అందించి వివరాలు తెలియజేశారు. జగ్గయ్యపేటలో ప్రతిపాదించిన ఎమ్ఎస్ఎమ్ఇ పార్కు ప్రాజెక్ట్‌కి సంబంధించి దాదాపు 826 ఎకరాల్లో పలు విభాగాల్లో 198 ఎమ్ఎస్ఎమ్ఈ యూనిట్ల స్థాపనకు రూ.2,872 కోట్ల పెట్టుబడితో, సుమారు 57 వేల ఉద్యోగాల కల్పనే లక్ష్యంగా విజయవాడలోని ఎపి ఎమ్.ఎస్.ఎమ్.ఈ ఇండస్ట్రీస్ అసోసియేషన్ ముందుకొచ్చిందని తెలిపారు. దీనివల్ల స్థానిక యువతకు అవకాశాలు పెరగడంతో పాటు, సమగ్ర, స్థిర ఆర్థిక వృద్ధికి దోహదపడే పారిశ్రామిక పర్యావరణం ఏర్పడనుందని తెలిపారు. ఈ ప్రాజెక్ట్ ప్రాధాన్యతను దృష్టిలో ఉంచుకుని సహకారం అందించాలని కోరారు. ఎంపి అభ్యర్థనపై నారా లోకేష్ సానుకూలంగా స్పందించటమే కాకుండా, తన వంతు సహకారం అందిస్తానని తెలిపారు.

5న మెగా పేరెంట్ టీచర్స్ సమావేశం : కలెక్టర్

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా): ఈ నెల 5వ తేదీన నిర్వహించనున్న మెగా పేరెంట్ టీచర్స్ సమావేశానికి సిద్ధం కావాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ విద్యాధికారులకు సూచించారు. మెగా పిటిఎమ్ నిర్వహించనున్న నేపథ్యంలో జిల్లా కలెక్టర్ నగరంలోని పాఠశాలలను ఆకస్మిక తనిఖీ చేసి ఏర్పాట్లను పరిశీలించారు. ప్రధానోపాధ్యాయులతో ముఖాముఖి మాట్లాడి చేపట్టవలసిన అంశాలపై దిశా నిర్దేశం చేశారు. తొలుత నగరంలోని రాజుపేట నగరపాలక సంస్థ ప్రత్యేక ప్రాథమిక ఉన్నత పాఠశాలను కలెక్టర్ సందర్శించారు. అక్కడ విద్యార్థులకు నిర్వహిస్తున్న ఎఫ్ఎల్ఎన్ (ఫౌండేషన్ లిటరసి న్యూమరసి) బేస్ లైన్ పరీక్షలను కలెక్టర్ పరిశీలించారు. అనంతరం దేశాయిపేటలోని నగరపాలక సంస్థ ఉన్నత పాఠశాలలో కేంద్ర ప్రభుత్వం సరఫరా చేసిన విజ్ఞానాన్ని కలిగించే జాదూయి పితారా వివిధ రకాల పరికరాలను, క్రికెట్, ఫుట్బాల్ వంటి క్రీడా సామాగ్రిని పరిశీలించారు. మెగా



వివరాలు తెలుసుకుంటున్న కలెక్టర్ బాలాజీ

పేరెంట్ టీచర్స్ సమావేశానికి సంబంధించి విద్యార్థుల తల్లిదండ్రులు అందరికీ సమాచారం అందించారా లేదా మధ్యాహ్న భోజనం ఏర్పాట్లు సజావుగా చేస్తున్నారా లేదా అని కలెక్టర్ ప్రధానోపాధ్యాయులను విచారించారు. విద్యార్థుల పురోగతిని తెలిపే హెూలిస్టిక్ కార్డులు,బేస్ లైన్ పరీక్షల నివేదికలు విద్యార్థుల తల్లిదండ్రులకు అందజేసి విద్యార్థులు ఏ స్థాయిలో ఉన్నారో అవగాహన కలిగించాలన్నారు. విద్యార్థుల భవిష్యత్తుకు అవసరమైన ప్రణాళికలు సిద్ధం చేయాలన్నారు, ఈ సమావేశానికి మంత్రివర్యులు కూడా వస్తారని అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని సూచించారు. ఐ ఎఫ్ పి ప్యానెల్స్ ద్వారా విద్యను బోధిస్తున్న విధంగానే వివిధ రకాల పరికరాలను ఉపయోగించి విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో బోధన చేయాలన్నారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట డిప్యూటీ ఈవో శేఖర్‌సింగ్, ఎంఈఓలు దుర్గాప్రసాద్, గురుప్రసాద్, శోభారాణి, ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసరావు, సిఆర్పి యూనస్, పాల్గొన్నారు. **గుడ్లవల్లేరు:** మండలంలోని అన్ని పాఠశాలలకు సంబంధించిన ప్రధానోపాధ్యాయుల సమావేశాన్ని గుడ్లవల్లేరు మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం నిర్వహించారు. ఈ నెల 5న జరగబోయే మెగా పేరెంట్ టీచర్స్ మీట్‌కు సంబంధించిన కొన్ని సూచనలను ప్రధానోపాధ్యాయులకు ఎంపీడీఓ ఎండీ ఇమ్రాన్, ఎంఈఓలు జి.జగన్‌మోహన్‌రావు, జి.గోపాలరావు ఇచ్చారు.



గర్భవతుల సంరక్షణపై అవగాహన

ప్రజాశక్తి-మొవ్వ: మొవ్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆశా డే మంగళవారం నిర్వహించారు. మొవ్వ వైద్యాధికారిణి డాక్టర్ సిహెచ్.రాజేశ్వరి ఆశా కార్యకర్తలకు, ఎఎన్ఎంలకు గర్భవతులు, బాలింతలు పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు. గర్భవతులు, బాలింతలకు తల్లిపాల ఆవశ్యత, పౌష్టికాహారం గురించి వివరించాలని, పిహెచ్‌సిల్లో డెలివరీలు జరిగే విధంగా చూడాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో శ్రీలక్ష్మి, డి.విజయకుమార్ పాల్గొన్నారు.



మొవ్వ డిప్యూటీ ఎంపిడిఒగా శ్రీలక్ష్మి

ప్రజాశక్తి-మొవ్వ: మొవ్వ డిప్యూటీ ఎంపీడీవోగా నెమలికంటి శ్రీలక్ష్మి బాధ్యతలు చేపట్టారు. ఈ మేరకు ఎంపీడీవో డి.సుహాసిని మంగళవారం తెలిపారు. ఆమె మండలంలోని కోసూరు గ్రామపంచాయతీ గ్రేడ్-1 కార్యదర్శిగా విధులు నిర్వహిస్తూ ఉద్యోగోన్నతిపై బదిలీ అయ్యారు. ఆమెను ఎంపీడీవోతో పాటు, డిప్యూటీ ఎంపీడీవో త్రినాథ్, ఎంపీపీ కొండేటి ఇందిరా చందు అభినందించారు.

సాలకట్ల బ్రహ్మోత్సవాలు ప్రారంభం

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు: డోకిపర్రు గ్రామంలోని శ్రీ భూ సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దశమ వార్షిక సాలకట్ల బ్రహ్మోత్సవాలు మంగళవారం ప్రారంభమయ్యాయి. ఆలయ వ్యవస్థాపక ధర్మకర్తలు కృష్ణారెడ్డి, సుధా దంపతుల పర్యవేక్షణలో నిర్వాహకులు కొమ్మారెడ్డి బాపిరెడ్డి, విజయ భాస్కరమ్మ, నాగిరెడ్డి, ప్రసన్న, సుబ్బారెడ్డి, సుమలత ఆధ్వర్యంలో బ్రహ్మోత్సవాలు ప్రారంభం అయ్యాయి. 5వ తేదీ వరకు ప్రతిరోజు వివిధ కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు పండితులు వివరించారు.

విద్యార్థులకు ఆర్థిక సహాయం

ప్రజాశక్తి-ఉంగుటూరు (గన్నవరం): మానవత స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో వేములపల్లి కోదండరామయ్య కళాశాలలో చదువుతున్న ఐదుగురు విద్యార్థినులకు ఆర్థిక సహాయం అందజేశారు. మహ్మద్ అబిదా, ఏ.లక్షిత, వేల్పుల బ్యూలా, ఎ.కాక్షాయణి, జి.దివ్యమణిలకు రూ.3 వేలు చొప్పున అందజేశారు. ఈ కార్యక్రమంలో మానవత సంస్థ చైర్మన్ మడుపల్లి బాలకృష్ణమూర్తి, కళాశాల ప్రిన్సిపాల్ డి.శ్రీనివాసరావు, కోశాధికారి పొట్లూరి రామకృష్ణారావు, సంయుక్త కార్యదర్శి వడ్లమూడి వెంకటేశ్వరరావు, గౌరవ సలహాదారు ముక్కామల సుబ్బారావు, సభ్యుడు కనగాల వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.



కోటి దీపోత్సవానికి గుర్తింపు

ప్రజాశక్తి-మచిలీపట్నం అర్బన్: మచిలీపట్నంలోని రామలింగేశ్వరస్వామి దేవస్థానంలో కార్తీక మాసం సందర్భంగా నిర్వహించిన కోటి దీపోత్సవం తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో స్థానం సంపాదించింది. గత నెల 13న జరిగిన ఈ మహోత్సవంలో 35 అడుగుల శివుడి విగ్రహం ఎదుట 3,900 మంది కోటి దీపాలను వెలిగించారు. ఒక్కసారి లక్ష వత్తుల చొప్పున దీపారాధన నిర్వహించడం ఈ వేడుక ప్రత్యేకత. రామలింగేశ్వర స్వామి ఆలయంతో పాటు సమీపంలోని రంగనాయక స్వామి దేవాలయంలో కూడా భారీ సంఖ్యలో దీపారాధన చేశారు. ఈ సందర్భంగా గుర్తింపు పత్రాన్ని తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్ సంస్థ వ్యవస్థాపకులు, చైర్మన్ డా.చింతపట్ల వెంకటాచారి దేవస్థానం ధర్మకర్తల మండలి చైర్ పర్సన్ దేశు నీరజ, కార్యనిర్వాహణ అధికారి సమ్మెట ఆంజనేయ స్వామిలకు మంగళవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ మోటమర్రి బాబా



ప్రసాద్, కార్పొరేటర్ చిత్త జల్లు నాగరాము. సబ్‌జైలు సూపరింటెండెంట్ పిల్లా రమేష్, బ్రాహ్మణ వెల్ఫేర్ కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్ పీవీ ఫణికుమార్, కన్యకా పరమేశ్వరి దేవాలయం చైర్మన్ మామిడి మురళీకృష్ణ, అర్బన్ బ్యాంక్ చైర్మన్ దిలీప్‌కుమార్, ప్రముఖ న్యాయవాది లంకిశెట్టి బాలాజీ, గుడివాడ క్రైమ్ సీఐ ఇంజరపు రమణీ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అర్చకుడు భాస్కరశర్మను వెంకటాచారి ప్రత్యేకంగా సత్కరించారు.

నిరాటంకంగా ధాన్యం కొనుగోళ్లు : వెంకట్రామ్

ప్రజాశక్తి-మోపిదేవి: నియోజకవర్గంలో ధాన్యం కొనుగోళ్ళ నిరాటంకంగా కొనసాగుతున్నాయనియువనాయకులు మండలి వెంకట్రామ్ అన్నారు. మంగళవారం రావివారిపాలెం, వెంకటాపురం, మోపిదేవిల్లో ధాన్యం కొనుగోళ్లను వెంకట్రామ్ పరిశీలించారు. రావివారిపాలెంలో రైస్‌మిల్లు వద్ద రైతులతో, మిల్లర్లతో మాట్లాడి ధాన్యం కొనుగోళ్ల పరిశీలించారు. వెంకటాపురంలో ప్రభుత్వ మార్గదర్శకాలు పాటిస్తూ ప్రత్యేక శ్రద్ధతో ధాన్యం కొనుగోలు ప్రక్రియ వేగవంతంగా చేస్తున్నట్లు సొసైటీ చైర్మన్ పరుచూరి శ్రీనివాసరావు తెలిపారు. కూటమి ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం రైతులకు 48 గంటల్లోపు ధాన్యం సొమ్ము రైతుల బ్యాంక్ ఖాతాలకు జమ చేస్తున్నట్లు వెంకట్రామ్ తెలిపారు.



వైసిపి సంతకాల సేకరణ

ప్రజాశక్తి-కంకిపాడు: ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా జరుగుతున్న కోటి సంతకాల సేకరణలో భాగంగా యనమలకుదురు గ్రామంలోని ఇందిరానగర్‌లో వైసిపి నాయకులు మంగళవారం సంతకాలు సేకరించారు. ఈ కార్యక్రమంలో 21వ డివిజన్ అధ్యక్షులు షేక్ కరీం, 22వ డివిజన్ అధ్యక్షులు షేక్ లతీఫ్, అష్రఫ్ అహ్మద్, బాష తదితరులు పాల్గొన్నారు.



వెలవెలబోతున్న ఎన్ఎస్‌పి కార్యాలయం

ప్రజాశక్తి-నందిగామ: నందిగామ ఎన్ఎస్‌పి కార్యాలయంలో అధికారులు విధులకు డుమ్మా కొడుతున్నారు. సైట్ క్యాంపులు అంటూ ఇళ్లకే పరిమితమవు తున్నారని ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. నందిగామ ఎన్ ఎస్ పి డిఇ విజయవాడ నుండి రావాల్సి వుంది. ఆఫీసు కు ఎప్పుడూ వస్తున్నారో పోతున్నారో తెలియటంలేదని ఎన్ఎస్‌పి ఆయకట్టు రైతులు వాపోతున్నారు. నందిగామ, చందర్లపాడు, చింతలపాడు సెక్షన్ జెఇలు అందుబాటులో ఉండటం లేదు. సాగర్ కాలవలపై పిచ్చి కంప దట్టంగా పెరిగిన పట్టించుకునే అధికారులు లేరని రైతులు వాపోతున్నారు. అధికారులు తీరు ఇలా వుంటే సిబ్బంది సంగతి చెప్పే పని లేదు. డ్యూటీ కి వచ్చినట్లు వచ్చి సంతకాలు చేసి ప్రైవేటు పనులు చూసుకుంటున్నారు. కార్యాలయంలో ఒక వ్యక్తి మాత్రమే విధులు నిర్వహిస్తున్నట్లు కనిపిస్తుంది.

పత్తి రైతు దిగాలు

ప్రజాశక్తి-పెనుగంచిప్రోలు: వరుస వర్షాలతో పత్తి రైతు చిత్తయ్యాడు. వర్షంతో విచ్చుకున్న పత్తి కాయలు, విత్తనాల నుంచి మొలకలు వచ్చాయి. గతంలో ఎన్నడూ లేని విధంగా ఈ సంవత్సరం పత్తి పంటను అకాల వర్షాలు నాశనం చేశాయి. పొలాల్లో కూలీలు దొరక్క పత్తి తీద్దాం అనే తరుణంలో ఈ వర్షాలకు పత్తి గింజలు నాని దూదిలో ఉన్న పత్తి గింజలు మొలకలు వస్తున్నాయి. ఇప్పటికే 20 శాతం పైగా చెట్లకు దూదిలో గింజలు మొలకలు వచ్చాయి. లోతట్టు ప్రాంతాల్లో ఉన్న పత్తి పొలాలు ఇప్పటికే పోయాయి. చెట్లు కూడా చచ్చిపోతున్నాయి. గుబురుగా ఉన్న చేలల్లో గాలి ఆడక కాయలు పూర్తిగా నల్ల బారిపోతున్నాయిని రైతులు వాపోతున్నారు. గింజలు మొలకలు రావడంతో బరువు పూర్తిగా తగ్గిపోతున్నాయని కాటా వేసినా బరువు రాదని రైతులు చెబుతున్నారు. వత్సవాయి మండలంలో 10 వేల హెక్టార్లకు పైగా రైతులు పత్తి పంటను సాగు చేశారు. పత్తి సాగు చేసేందుకు సొంత భూమి ఉన్న రైతులు పెట్టుబడి రూపంలో ఎకరానికి 30 వేల రూపాయల వరకు ఖర్చు చేశారు. ఇక కౌలు రైతులయితే ఎకరానికి 20 నుంచి 25 వేల రూపాయల వరకు పొలాలు కౌలుకు తీసుకొని సాగు చేశారు. కౌలుతో కలిపి 50 వేల రూపాయల వరకు పెట్టుబడి పెట్టారు. వరుస వర్షాలతో పత్తి పొలాలు ఎర్రబారి పత్తి తీయటానికి వచ్చిన చెట్లపైనే మొలకలు వస్తున్నాయి. దీంతో



నాణ్యత తగ్గి తక్కువ ధరకు విక్రయించి రైతులు నష్టపోతున్నారు. పత్తిపైర్లు కూడా ఎండిపోతున్న క్రమంలో దిగుబడి తగ్గిపోయే ప్రమాదం ఉందని రైతులు వాపోతున్నారు. పత్తి నాణ్యత తగ్గిపోవడంతో దళారులు ఇష్టం వచ్చినట్లు ధర తగ్గించి క్వింటా పత్తి 3500 నుంచి 4 వేల రూపాయల వరకు కొనుగోలు చేస్తున్నారు. క్వింటా పత్తి తీయటానికి కూలీలకు కిలో 15 రూపాయల నుంచి 20 రూపాయల వరకు వెచ్చించాల్సి ఉంది. ప్రభుత్వం వెంటనే స్పందించి పత్తి కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి నిబంధనలు సడలించి పత్తి కొనుగోలు చేయాలని రైతులు కోరుతున్నారు.

విద్యార్థిపై దాడి హేయం

ప్రజాశక్తి-మోపిదేవి: మోపిదేవి హైస్కూల్‌లో 9వ తరగతి చదువుతున్న విద్యార్థి గుర్రం నాగ సంతోష్‌పై అటెండర్ శ్రీధర్ చేసిన అమానుష దాడిని మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు దోవా గోవర్ధన్ ఖండించారు. ఈ విషయంలో పూర్తి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని, అనధికారికంగా ఒక అటెండర్‌ను నియమించి అతనితో పనులు చేయించడం స్కూల్ టీచర్స్ అటిండెన్స్ వేయడం, క్లాసులు చెప్పడం, మిడ్డే మీల్స్ వ్యవహారాలు సైతం చూస్తూ పిఈటిని పక్కన పట్టి విద్యార్థులను కట్టడి చేసే పేరుతో పైశాచికంగా వ్యవహరించడం జరుగుతుందని, ఈ విషయాలపై తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.



విద్యార్థులకు కంప్యూటర్ శిక్షణ

ప్రజాశక్తి - ఎడ్యుకేషన్ : ప్రపంచ కంప్యూటర్ అక్షరాస్యత దినోత్సవం సందర్భంగా మంగళవారం విజయ వాడలోని పి.బి. సిద్ధార్థ కాలేజ్ ఆఫ్ ఆర్ట్స్ అండ్ సైన్స్ కంప్యూటర్ సైన్స్ విభాగం మొఘల్రాజపురంలో బోయపాటి శివరామ కృష్ణయ్య మునిసిపల్ కార్పొరేషన్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు ఉచిత కంప్యూటర్ అక్షరాస్యత తరగతులను నిర్వహించింది. పాఠశాల విద్యార్థుల్లో డిజిటల్ నైపుణ్యాలు, సాంకేతిక అవగాహన పెంపొందించే దిశగా శిక్షణ ఇచ్చింది. డిజిటల్ యుగంలో విద్యార్థుల్లో సాంకేతిక పరిజ్ఞాన వినియోగాన్ని ప్రోత్సహించాలని ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డాక్టర్ మేకా రమేష్ అన్నారు. మొత్తం 100 మంది విద్యార్థులను ఎంపిక చేసి ఉదయం బి.ఎస్.ఆర్.ఎం హైస్కూలులో థియరీ క్లాసులు, మధ్యాహ్నం పి.బి.సిద్ధార్థ కంప్యూటర్ సైన్స్ ల్యాబ్‌లలో శిక్షణా తరగతులు నిర్వహించినట్లు డిప్యూటీ విభాగాధిపతి కోనేరు సుధీర్, సీనియర్ అధ్యాపకురాలు వై.జె.ఎన్.లక్ష్మి తెలిపారు. పాఠశాల విద్యార్థులకు ఉపయోగపడే ఎ.ఐ.(కృత్రిమ మేధస్సు) టూల్స్ పరిచయం చేశామని, రోజువారీ డిజిటల్ పనులపై అవగాహన కల్పించామని చెప్పారు. ఈ కార్యక్రమంలో కంప్యూటర్ సైన్స్ అధ్యాపకులు కావ్య, ఇంద్రాణి, పర్వీన పాల్గొన్నారు.



బాలికపై అత్యాచారం కేసులో నిందితునికి జైలు

ప్రజాశక్తి-విజయవాడ : బాలికను బలవంతంగా అత్యాచారం చేసిన నిందితునికి 20 సంవత్సరాలు కఠిన కారాగార శిక్షతోపాటు రూ.10 వేలు జరిమానాను విధిస్తూ పోక్సో కోర్ట్ జడ్జి వేల్పుల భవాని మంగళవారం తీర్పునిచ్చారు. అజిత్‌సింగ్‌నగర్ ప్రకాష్‌నగర్‌కు చెందిన ఆటో డ్రైవర్ వల్లేపు వసంత కుమార్ 2021 జులై 21న అజిత్‌సింగ్ పోలీస్టేషన్ పరిధిలో ఒక బాలికపై అత్యాచారానికి ఒడిగట్టాడు. ఆనాటి అజిత్‌సింగ్ నగర్ ఇన్‌స్పెక్టర్ ఎస్.వి.వి.లక్ష్మీనారాయణ నిందితుడిని అరెస్టు చేసి కోర్టులో హాజరుపరిచారు. అనంతరం చార్జ్‌షీట్ ఫైల్ చేశారు. విచారణ అనంతరం వసంత కుమార్‌పై నేరం రుజువు కావడంతో న్యాయమూర్తి జైలు శిక్ష విధిస్తూ తీర్పుచెప్పారు.

చిగుళ్ల వ్యాధిని విస్మరించొద్దు

- దంత వైద్యులు సోనియా దత్తా

ప్రజాశక్తి - హెల్త్ యూనివర్సిటీ : చిగుళ్ల వ్యాధిని విస్మరించ వద్దని, చిగుళ్ల వ్యాధితో దంతాల నష్టం, మధుమేహం, గుండె జబ్బులు, గర్భధారణలో సమస్యలు వంటి సాధారణ నోటి ఆరోగ్య సమస్యలకు దారితీస్తుందని ప్రముఖ దంత వైద్యులు డాక్టర్ సోనియా దత్తా అన్నారు. నగరంలోని ఓ హోటల్లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె అవగాహన కల్పించారు. దంత సమస్యలకు సంబంధించి నివారణ, చికిత్స కోసం ముందస్తు చర్యలు తీసుకోవడానికి చిగుళ్ల వ్యాధికి సంబంధించిన కారణాలు, ప్రమాద కారకాలను అర్థం చేసుకోవడం చాలా ముఖ్యమని తెలిపారు. ఆరోగ్యకరమైన చిగుళ్ళు బలమైన దంతాలకు పునాది అని, లవంగం, వేప వంటి సహజ పదార్థాలతో సమృద్ధిగా ఉన్న డాబర్ రెడ్ పేస్ట్, బ్యాక్టీరియాతో పోరాడటం, నోటి పరిశుభ్రతకు మద్దతు ఇవ్వడం ద్వారా చిగుళ్లను మంచి స్థితిలో ఉంచడానికి సహాయపడుతుందని తెలిపారు. చిగుళ్ల వాపును పరిష్కరించకపోతే ఇన్ఫెక్షన్‌కు దారితీస్తాయని వెల్లడించారు.

4న డప్పు కళాకారుల మండల మహాసభ

ప్రజాశక్తి- వత్సవాయి : మండల కేంద్రమైన వత్సవాయిలో గురువారం బొగ్గవరపు వెంకటేశ్వర విజ్ఞాన కేంద్రంలో డప్పు కళాకారుల మండల మహాసభ నిర్వహిస్తున్నట్లు డప్పు కళాకారుల సంఘం జిల్లా కార్యదర్శి మల్లవరపు కుటుంబరావు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశం ఉదయం పది గంటలకు ప్రారంభమవుతుందని పేర్కొన్నారు. ఈ సమావేశానికి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కోటా కళ్యాణ్, డప్పు కళాకారుల సంఘం రాష్ట్ర కార్యదర్శి జి క్రాంతి కుమార్, మండల నాయకులు, సభ్యులు హాజరవుతున్నట్లు తెలిపారు. ఈ సభలో డప్పు కళాకారులందరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

లోకో రన్నింగ్ సిబ్బంది సమస్యలు పరిష్కరించాలి

- సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు వి.ఉమామహేశ్వరరావు

ప్రజాశక్తి- విజయవాడ సిటీ : భారత రైల్వే వ్యవస్థను మోడీ సర్కార్ నిర్వీర్యం చేస్తోందని సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు వి.ఉమామహేశ్వరరావు విమర్శించారు. పెండింగ్ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఆల్ ఇండియా రైల్వే లోకో రన్నింగ్ స్టాఫ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కార్మికులు మంగళవారం విజయవాడ రైల్వే డిఆర్‌ఎం కార్యాలయం ఎదుట 48 గంటల నిరాహార దీక్ష చేపట్టారు. సిఐటియు తరపున దీక్షా శిబిరాన్ని వి.ఉమామహేశ్వరరావు సందర్శించి మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా రైల్వే రన్నింగ్ స్టాఫ్ ఉద్యోగులకు పూలమాలలు వేసి దీక్షలను ప్రారంభించారు. అనంతరం ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ.. కేంద్రంలోని మోడీ ప్రభుత్వం అనుసరిస్తోన్న విధానాల కారణంగా రైల్వేలో భద్రతా ప్రమాణాలు దిగజారుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు.



సాధారణ ప్రయాణికులకు ప్యాసింజర్, ఎక్స్‌ప్రెస్ రైళ్లను దూరం చేసి వందే భారత్ రైళ్ళతో కార్పొరేట్ దందాకు పాల్పడుతున్నారని పేర్కొన్నారు. రైళ్లలో జనరల్, స్లీపర్ బోగీలు తొలగించి అధిక సంఖ్యలో ఏసీ కోచ్‌లు ప్రవేశపెట్టి పేద, సామాన్య వర్గాలకు రైలు ప్రయాణాలను దూరం చేస్తున్నారని విమర్శించారు. దీర్ఘ కాలంగా పెండింగ్లో ఉన్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ దేశవ్యాప్తంగా లోకో రన్నింగ్ స్టాఫ్ చేపట్టిన 48 గంటల దీక్షకు సిఐటియు తరపున సంఘీభావం తెలుపుతున్నామని వెల్లడించారు. అసోసియేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్ కె.రామకృష్ణ మాట్లాడుతూ.. తమపై అధిక పని భారం పెరగడం వల్ల రైల్వేలలో ప్రమాణాలు దిగజారే పరిస్థితి ఉందన్నారు. విశ్రాంతి లేకుండా 48 గంటలపాటు విధులు నిర్వర్తించడంతో ఆరోగ్యం, కుటుంబ భద్రతపై ప్రభావం చూపుతోందన్నారు. 36 గంటలలోపు హెడ్ క్వార్టర్‌కు తిరిగి వచ్చేలా విధులు మార్చాలని కోరారు. రన్నింగ్ స్టాఫ్‌కు చెల్లించే టిఎపై ఆదాయ పన్ను మినహాయింపు కల్పించాలని కోరారు. దీక్షా శిబిరంలో ఆల్ ఇండియా లోకో రన్నింగ్ స్టాఫ్ అసోసియేషన్ బెజవాడ వర్కింగ్ ప్రెసిడెంట్ జి వేలు, ప్రెసిడెంట్ ఎం వేంకటేశ్వరన్, సెక్రెటరీ ఆర్‌వి రాము, స్టేట్ కమిటీ సభ్యులు వివిఎల్ నరసింహులు, రైల్వే రన్నింగ్ స్టాఫ్ అసోసియేషన్ ప్రతినిధులు, ఉద్యోగులు పాల్గొన్నారు.



లోక్ అదాలత్‌ను వినియోగించుకోవాలి : జడ్జి

ప్రజాశక్తి-విజయవాడ : లోక్ అదాలత్‌లు కక్షిదారులకు ఎంతో ఉపయోగకరమని రెండవ అదనపు జిల్లా జడ్జి ఎ సత్యానంద్ అన్నారు. ఈ నెల 13న మెగా లోక్ అదాలత్ జరగనున్నందున రెండవ అదనపు జిల్లా జడ్జి సత్యానంద్ బెజవాడ బార్ అసోసియేషన్‌కు మంగళవారం విచ్చేసి లోక్ అదాలత్ ఆవశ్యకతను న్యాయవాదులకు వివరించారు. అదేవిధంగా కోర్టులలో రోజు రోజుకు కేసులు పెరిగిపోతున్నందున న్యాయవాదులు కక్షిదారులను సమాధానపరిచి, వారి మధ్య సఖ్యతను కుదిర్చి లోక్ అదాలత్‌లో రాజీ చేయాలని కోరారు. వీటి వలన మానవ సంబంధాలు మెరుగుపడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో కమర్షియల్ కోర్టు జడ్జి భూపాల్ రెడ్డి , 12వ అదనపు జిల్లా జడ్జి సునీల్ కుమార్ , బెజవాడ న్యాయవాదుల సంఘం అధ్యక్షులు ఏకే భాషా పాల్గొన్నారు.

విద్యార్థుల సమగ్ర వికాసమే లక్ష్యంగా మెగా పిటిఎం

- కలెక్టర్ జి.లక్ష్మీశ



ప్రజాశక్తి - ఎడ్యుకేషన్ : స్వర్ణాంధ్ర లక్ష్యాలు, విద్యా రంగ సంస్కరణలకు అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వం.. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, పాఠశాల మధ్య సంబంధాలను బలోపేతం చేస్తూ విద్యార్థుల సమగ్ర వికాసం లక్ష్యంగా మెగా పిటిఎం (తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల సమావేశాలు) కార్యక్రమాలు నిర్వహిస్తోందని, ఇందులో భాగంగా ఈ నెల 5న మెగా పిటిఎం 3.0 జరగనుందని జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ తెలిపారు. మెగా పిటిఎం సన్నద్ధతపై కలెక్టర్ లక్ష్మీశ మంగళవారం కలెక్టరేట్‌లోని పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో ఎంఇఒలు, ఇంటర్మీడియెట్ అధికారులతో ప్రత్యక్షంగా పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో వర్చువల్‌గా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మెగా పీటీఎం స్ఫూర్తికి అనుగుణంగా కార్యక్రమం నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని, అకడమిక్‌గా విద్యార్థుల సమగ్ర ప్రగతి నివేదికల (ప్రోగ్రెస్ కార్డులు)పై ముఖాముఖి చర్చించి, భవిష్యత్తు కార్యాచరణ రూపొందించడంపై దృష్టిసారించాలన్నారు. పాఠశాలల్లో ఈ ఏడాది కొత్తగా అసెస్‌మెంట్ బుక్‌లెట్‌ను ప్రవేశపెట్టారని, ఇందులో పిల్లలు పరీక్షల్లో సాధించిన పురోగతి, పొందిన ఫలితాలు ప్రోగ్రెస్ కార్డులో ఉంటాయన్నారు. కేవలం మార్కులే కాకుండా పిల్లల విద్యాభివద్ధి, శారీరక ఆరోగ్యం, సామాజిక నైపుణ్యాలు, భావోద్వేగ సమతుల్యత, మేధో సామర్థ్యాలు, సైన్స్ ప్రయోగ సామర్థ్యాలు వంటివన్నీ నమోదై ఉంటాయని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా మెగా పీటీఎం 3.0కు ఏర్పాట్లు చేయాలని.. ప్రజాప్రతినిధులు, తల్లిదండ్రులను కార్యక్రమానికి ఆహ్వానించాలని అధికారులకు సూచించారు. ఉదయం 9 గంటలకు ప్రారంభమయ్యే కార్యక్రమంలో దశలవారీగా అమలు చేయాల్సిన కార్యక్రమాలతోపాటు ముఖాముఖి చర్చలు, ఎగ్జిబిషన్లు, తరగతి గదుల సందర్శన, కెరీర్ గైడెన్స్‌తోపాటు మనో వికాసానికి సంబంధించిన వీడియోల ప్రదర్శన తదితరాలకు సంబంధించి కలెక్టర్ లక్ష్మీశ అధికారులకు దిశానిర్దేశం చేశారు. సమావేశంలో డిఇఒ యువి సుబ్బారావు, జిల్లా ఇంటర్మీడియెట్ విద్యాధికారి బి.ప్రభాకర్, సమగ్ర శిక్ష ఎపిసి ఎం.రజనీకుమారి, ఎంఇఒలు పాల్గొన్నారు.

సంక్షేమం, అభివృద్ధి లక్ష్యంగా బడ్జెట్‌ను రూపొందించాలి

- వివిఎంసి కమిషనర్ ధ్యానచంద్ర ఆదేశం

ప్రజాశక్తి-విజయవాడ : ప్రజల సంక్షేమం, నగరాభివృద్ధి లక్ష్యంగా బడ్జెట్ రూపకల్పన ఉండాలని విఎంసి కమిషనర్ ధ్యానచంద్ర అన్నారు. మంగళవారం ప్రధాన కార్యాలయంలోని తమ ఛాంబర్‌లో శాఖాధిపతులతో 2026-2027 బడ్జెట్ అంచనాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. రెవెన్యూ, క్యాపిటల్, ఆదాయం, వ్యయాలపై సమీక్షించారు. ప్రజల సంక్షేమం, నగరాభివృద్ధి కోసం చేసే అభివృద్ధి కార్యక్రమాలు, నగర స్వచ్ఛత, ప్రజారోగ్యానికి ప్రాముఖ్యత ఇవ్వాలని కమిషనర్ ఈ సందర్భంగా సూచించారు. శాఖాధిపతులు తెచ్చిన బడ్జెట్ అంచనాలపై తమ సిబ్బందితో మరొకసారి చర్చించి, క్షేత్ర స్థాయి వాస్తవ పరిస్థితుల ఆధారంగా బడ్జెట్ అంచనాలను వచ్చే వారం నిర్వహించే సమీక్ష సమావేశంలో సమర్పించాలని అధికారులను కమిషనర్ ఆదేశించారు. ఈ సమావేశంలో అసిస్టెంట్ కలెక్టర్ ఫర్హీన్ జాహిద్, అడిషనల్



కమిషనర్ (ప్రాజెక్ట్) డాక్టర్ డి. చంద్రశేఖర్, చీఫ్ సిటీ ప్లానర్ కె. సంజయ్ రత్నకుమార్, చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ కె. అర్జునరావు, చీఫ్ ఇంజనీర్ ఇంచార్జ్ పి. సత్యకుమారి, డిప్యూటీ కమిషనర్ (రెవెన్యూ) జి. సజన, ఎస్టేట్ ఆఫీసర్ ఏ. శ్రీధర్, డీఎఫ్ఓ మల్యాద్రి, పర్యవేక్షణ ఇంజనీర్ (వర్క్స్) ఇన్చార్జ్ ఏ. శ్రీనివాస్ రెడ్డి, డిప్యూటీ డైరెక్టర్ హార్టికల్చర్ చంద్రశేఖర్, జాయింట్ డైరెక్టర్ (అమత్) డాక్టర్ లత, ప్రాజెక్ట్ ఆఫీసర్ (యు సి డి) పి. వెంకటనారాయణ, అకౌంట్ ఎగ్జామినర్ చక్రవర్తి, అకౌంట్స్ ఆఫీసర్ బి.సత్యనారాయణమూర్తి, తదితరులు పాల్గొన్నారు.

బహుళ నైపుణ్యాలతో విజయం సాధ్యం

ప్రజాశక్తి - విజయవాడ సిటీ : ప్రస్తుత పోటీ ప్రపంచంలో విజయం సాధించడానికి అనేక నైపుణ్యాలు తప్పనిసరిగా కలిగి ఉండాల్సిన అవసరం ఉందని ప్రముఖ వ్యాపారవేత్త వాసిరెడ్డి మురళీకృష్ణ అన్నారు. కెబిఎన్ పీజీ కళాశాల మేనేజ్మెంట్ విభాగం ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించిన మీట్ ద సీఈఓ కార్యక్రమంలో మురళీకృష్ణ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. విద్యార్థి దశ నుంచి నాయకత్వ లక్షణాలను పెంచుకోవాలని, వ్యాపార సంస్థ విజయానికి నాయకత్వం ముఖ్యపాత్ర పోషిస్తుందని చెప్పారు. చదువుతో పాటు వ్యాపార నిర్వహణ గురించిన వాస్తవ పరిస్థితులను అధ్యయనం చేయాలని తెలిపారు. రాష్ట్రంలో సూక్ష్మ, మధ్య తరహా పరిశ్రమల ఏర్పాటుకు ఉన్న పరిస్థితులు, టైం మేనేజ్మెంట్ తదితర అంశాలను ఉదాహరణ పూర్వకంగా వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ జి.కష్ణవేణి పి.జి కోర్సెస్ డైరెక్టర్ డాక్టర్ ఎస్.వేంకటేశ్, మేనేజ్ మెంట్ విభాగాధిపతి రవికిరణ్, అధ్యాపకురాలు స్వప్న తదితరులు పాల్గొన్నారు.